# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





నిజాలను నిర్భయంగా రాస్తు దూసుకుపోతున్న పత్రిక ప్రజా భూమి

-2025 క్యాలెండర్ ఆవిష్కరించిన వైసీపీ ఇన్చార్జి, మునిసిపల్ చైర్మన్


కాకినాడ | సంపుటి:01 | సంచిక:03 | శుక్రవారం | జనవరి 03, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Eluru, Kadapa,Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




# అయ్యా మీకు చేతులెత్తి మొక్కాల్సిందే..

-మీ ఆంక్షలు...ఆకాంక్షలు చూస్తే అశ్చర్యం వేస్తోంది..
-ప్రజాధనం పంచడానికి అడ్డంకులు లేవు..
-పనికి వచ్చి రాని కార్డులకు ఎన్ని ఇబ్బందులో కదా..
-యాడ్స్ ఇవ్వడానికి ఏ అటెండెన్స్ అక్కర్లేదు..
-అక్రిడేషన్ కార్డుకు అమ్మో ఎన్ని ఆంక్షలున్నాయోగా..
-మీరిచ్చే సమాచారం సభ్య సమాజం హర్షిస్తుందా...
-ఒకరిద్దరి కసాయి తనం కోసం ఇన్ని తప్పులు చేస్తారా..
-పురాణాలు ఇతి హాసాలు ఇప్పుడే మయ్యాయో..
-బుక్ చిరిగిన చరిత్ర ఉంటుందంటే ఇదేనా..
-ఓ దయామయా ఏమిటీ భావ దరిద్రం..
-అయ్యా సారధి గారు ఓ సారి చూడరా ఈ ఘోరాలు..
-సంఘాలు కొట్టుకు చస్తుంటే వారి సంచులు నింపుతారా..
-నీది తెలంగాణ నాది ఆంధ్ర అంటుంటే మీకు అక్కర్లేదా..
-కోర్టులకెక్కి కొట్టుకు చస్తుంటే మీకు కానరాలేదా..
-ఈ మీ నిబంధనలకు అన్నీ సరిపోయినట్లేనా...
-కార్డుల గడువు పెంపుకు గంపెడు ఆంక్షలుంటే..
-కాసుల ఖర్చుకు కానరాలేదా కరెక్ట్ నిర్ణయాలు..
-మచ్చలేని చంద్రుడికి మరక అంటిస్తున్నారు గా..
-ముఖ్యమంత్రి పై ఇన్ని కుట్రలు అవసరమా..
-ఇది ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే కాదంటారా..
-కాసులిచ్చేందుకు ఉన్న తొందర.. కార్డుల జారీలో లేకపోయేనే..
-ఐఎఎస్ లను కుడా అభాసుపాలు చేయడం కాదంటారా..
-నాడు కస్తూరి చేసిన తప్పేంటీ..
-నేడు మీరు చేస్తున్న ఒప్పేంటీ..
-కూటమి ప్రభుత్వానికి కాలం కలిసి రాదా..
-అధికారులారా ఆలోచించండయ్యా......
అన్యాయం వద్దండయ్యా..
-ఏమిటీ ఈ దారుణం.. ఎందుకింత దురాలోచన...

2

# అంతా అష్టదిక్పాలకులదేనంటా..



-అక్కడ ఏమి జరిగినా ఏది చేయాలన్న వారేనట..
-వారు ఏదయినా చేయచ్చు నట..
-వారి ఆగడాలు అడ్డుకట్టపడు తుంటే వారి వాగుడు మాములు కాదు...
-పుస్తకావిష్కరణ ఒక పెద్ద అబద్ధం..
-పాటల పేరుతో పాపపు పనులు చేసే వాడు పెద్ద అండ..
-వీరందరికి కొండంత అండ ఓ కుట్ర దారుడు...
-ఈ కుట్రలో పేరులో ఉన్నవి ఆచరణలో లేని చెల్లి కాని చెలి...
-కాసులిస్తా పీకలు కోసేయ్ అంటున్న ఓ కాటికాపారి..
-కూతురిని అంటూ కూడా ఆ కూతలు కూస్తుంటే..
-తన కూతురైతే ఇలానే కారు కూతలు కూస్తాడా అని కామెంట్స్..
-కాగితాలు రాసుకుని కారు కూతలు కూస్తుంటే..
-మనిషి లేక పోయిన ఫోన్ మాట్లాడుతు ఉంటే..
-అదే జీడిమెట్ల రౌడీ మాయాజాలం..
-వాడి బ్రతుకొక నటన...నాణెం కోసం నాటకాలు వేస్తుంటే..
-ఆయకెందుకు వీరి ఆశయాలు అంట కడుగుతున్నారో..
-ఆయన నిజంగా అశపడ్డాడ లేక వీరే అలా అంటున్నాడా..
-ఓ రూపమా ఇదేనా అసలు రూపం..
-నీ రూపాయి కోసం ఇంకెన్ని రూపాలు మారుస్తావ్..
రూపాయి శాస్వితం కాదుగా...
-ఆ నలుగురు... ఈ నలుగురు... ఇంకెన్ని నేరాలు చేస్తారో..
-ఇక ఈ నారిమణికి నూకలు లేకుండా చేస్తారా..
-న్యాయమన్నది ఆ..ఈ నలుగురిదే నా..
-ఓ న్యాయమా...ఏమిటే ఈ అన్యాయం..
-ఇంకెంత మందిని నీ పొట్టన పెట్టుకుంటావ్ ..
-ఓ కాలమా ఇది నీకు తగునా..
-ఎవరా అష్టదిక్పాలకులు...వీరు చేయ బోయే అరిష్టమేమిటీ...

2

## విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు : పార్థసారథి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఈ నెల 8 తేదీన ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు మంత్రుల కమిటీని సీఎం నియమిస్తారు అని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. ఎన్టీపీసీ ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. రూ.65,370 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు ఎన్టీపీసీ పెడుతోంది. 2500 ఎకరాల్లో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ జోన్ కు కూడా ప్రధాని ప్రారంభిస్తారు. నక్కపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న బల్క్ డ్రగ్ పార్క్ కు కూడా పీఎం మోదీ శంకుస్థాపన చేస్తారు.బల్క్ డ్రగ్ పార్కులో రూ.11,542 కోట్లు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. జనవరి 8 తేదీన ప్రధాని మోదీ విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్ లో జరిగే బహిరంగ సభ నుంచే ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అంతకుముందు విశాఖలో ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహిస్తారు అని పార్థసారథి పేర్కొన్నారు.



# తెలుగు తేజాలకు అర్జున పురస్కారాలు

న్యూఢిల్లీ: మన తెలుగు అమ్మాయిలకు రెండు అర్జున పురస్కారాలు లభించాయి.కేంద్రం ప్రకటించిన జాతీయ క్రీడా పురస్కారాల్లో తెలుగు తేజాలు ఇద్దరు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో యర్రాజి జ్యోతి, పారా అథ్లెటిక్స్ నుంచి జివాంజి దీప్తిలకు అర్జున అవార్డులు దక్కాయి. ఇక యర్రాజి జ్యోతి ఏపీలోని విశాఖపట్నం వాసి కాగా, జివాంజి దీప్తిది తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా.

### 32 మంది అర్జున పురస్కారాలు

ఈ ఏడాది ఈ ఇద్దరితో సహా మొత్తం 32 మంది అర్జున పురస్కారాలకు ఎంపికయ్యారు. అటు ఖేల్ రత్నకు మను బాకర్, గుకేశ్, ప్రవీణ్ కుమార్, హర్మన్ ప్రీత్ సింగ్‌లను కేంద్రం ఎంపిక చేసింది. ఇక అర్జున అవార్డు (జీవితకాలం సాఫల్య పురస్కారం) కోసం సుచా సింగ్ (అథ్లెటిక్స్), మురళీకాంత్ పేట్కర్ (పారా-స్విమ్మింగ్) ఎంపికయ్యారు. <

అలాగే ద్రోణాచార్య అవార్డు కోసం కోచ్‌లు సుభాష్ రాణా (పారా-షూటింగ్), దీపాలి దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సాంగ్వాన్ (హాకీ)ను ఎంపిక చేయడం జరిగింది.ఇద ిలాఉంటే.. జాతీయ క్రీడా అవార్డులు-2024 విజేతల జాబితాను క్రీడా మంత్రిత్వ శాఖ ఈరోజు (గురువారం) ప్రకటించింది. ఈ నెల 17న ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజేతలు అవార్డులను అందుకోనున్నారు.



సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం

-మున్సిపల్ చట్ట సవరణకు ఓకే
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం
-తిరుపతి ఈఎస్ఐ హాస్పటల్ పడకలు పెంపు
-రూ.1,82,162 కోట్ల ఎస్ఐపిబి పెట్టుబడులకు ముద్ర
-విశాఖలో టిసిఎస్ క్యాంపస్ కూ గ్రీన్ సిగ్నల్
-14 అంశాలపై చంద్రబాబు కేబినేట్ లో చర్చ
-అన్నింటికి మంత్రి మండలి ఆమోదం

2

కొత్త సంవత్సరంలో తొలిసారిగా సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో 14 అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ భేటీ జరిగింది. అమరావతి నిర్మాణ పనుల విషయంలో సీఆర్‌డీఏ తీసుకున్న నిర్ణయానికి ఓకే చెప్పింది మంత్రివర్గం. దాదాపు రూ.2,733 కోట్లతో నిర్మాణాలు చేపట్టనున్నారు. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు ఓకే చెప్పింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో పోస్టుల భర్తీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో సోలార్, విండ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు పచ్చ జెండా ఊపారు. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించే స్థలంపై చర్చించారు. రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని కూడా చర్చించారు.



# సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా

-రైతు భరోసాపై తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు
-ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
-రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

2లో

## విజయవాడలోబుక్ ఎక్జిబిషన్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నేటి నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో పుస్తక మహోత్సవాన్ని ఉచితంగా సందర్శించి, సదస్సులు, సమావేశాలు, పుస్తక ఆవిష్కరణల్లో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.నేటి తరానికి పఠనంపై ఆసక్తి పెంచేందుకు ఏటా నగరంలో నిర్వహించే పుస్తక ప్రియుల పాదయాత్రను జనవరి 6న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల నుంచి ఆరంభించి పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పాదయాత్ర చేరుకుంటుంది. సాహితీ ప్రముఖులు, పుస్తక ప్రియులు ఇందులో పాల్గొంటారు. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పని సరిగా 10శాతం రాయితీ ఇస్తారు. పుస్తక మహోత్సవం నిబంధన ప్రకారం ప్రతి పుస్తకంపైనా రాయితీ ఉంటుంది. ప్రదర్శనకు వచ్చే వారందరికీ ప్రవేశం ఉచితం. ఎలాంటి రుసుము ఉండదు.

ప్రజాభూమి

## భూ సమస్యలపై 1.8 లక్షల అర్జీలు వచ్చాయి: మంత్రి అనగాని

13 వేల ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించామని వెల్లడి
రెవెన్యూ సదస్సులకు 6 లక్షల మంది హాజరయ్యారన్న మంత్రి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. రెవెన్యూ సదస్సులకు వస్తున్న వినతులే దీనికి ఉదాహరణ అని చెప్పారు. భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.8 లక్షల అర్జీలు వచ్చాయని తెలిపారు. 13 వేల ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారాలు చూపామని చెప్పారు. రెవెన్యూ సదస్సులకు ఇప్పటి వరకు 6 లక్షల మంది హాజరయ్యారని తెలిపారు. ఆర్వోఆర్ లో తప్పులపై లక్షకు పైగా ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు.

# అంతా అష్టదిక్పాలకులదేనంటా...

(కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

అష్ట అంటే ఎనిమిది, దిక్ అంటే దిక్కులు, పాలక అంటే సంరక్షకుడు. కావున 8 దిక్కులను పరిపాలించి రక్షించే దేవతలు అష్టదిక్పాలకులు. ఈ దిశలకు సంరక్షకులుగా 8 మంది హిందూ దేవతలు ఉన్నారు. హిందూమతం, జైనమతం మరియు వజ్రయాన బౌద్ధమతంలోని ఎనిమిది ప్రధాన దిశలకు సంరక్షకులుగా పరిగణించబడే కుబేరుడు, యమ, ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, ఈసాన, వాయు మరియు నిరిట్టి అనే ఎనిమిది దేవతల సముదాయానికి ఇది సామూహిక పదం. పైన చెప్పబడిన వారందరు కూడా సర్వమానవాలిని సక్రమంగా జీవించుటకు మార్గనిర్దేశ కులుగా దేవతా రూపంలో ఆరాధింపబడుతూ ఉంటారు.ఈ దేవి దేవతలు అనుగ్రహము ఉంటేనే సగటు జీవి బ్రతుకు సార్ధకత చేకూరుతుంది. అయితే ఇంతటి గొప్ప దేవతలతో పోల్చుకుంటూ కళారంగలో ఇటీవల కొత్తగా అష్టదిక్పాలకులు ఉన్నారని ఇప్పిడిప్పుడే తెలియ వస్తుంది. వీరు కూడా ఈ కళారంగలో అన్ని దిక్కులను శాసిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఇలా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే వినాసకాలే విపరీత బుద్ధి అన్నట్లుగా ...తప్పులెన్నువారు తండోపతండంబులుర్విజరులకెల్ల నుండుదప్పుతప్పులెన్నువారు తమ తప్పులెరుగరువిశ్వదాభిరామ వినుర వేమ..!ఎదుటివారి తప్పులను లెక్కించేవారు ఈ లోకంలో ఎంతోమంది ఉన్నారు. కానీ తాము చేసిన తప్పులను తెలుసుకొనేవారు మాత్రం కొంతమందే ఉంటారు. అయినా ఇతరుల తప్పులను లెక్కించేవారు తమ తప్పులను మాత్రం తెలుసుకోలేరన్నట్లుగా....తాము తప్పులు చేస్తూ ఇతరులను తప్పుడు వారిగా చూపించే ప్రయత్నం లో ఈ అష్ట దిక్పాలకులు పడుతున్న పాట్లు చూస్తే పక్కున నవ్వుతోంది పాటక లోకం... ఇక్కడ కళారంగం కొంతమంది వల్ల ఎంత కకా వికలం అవుతుందంటే చెప్పడానికి అలివికాని పరిస్థితి. కలతో సంబంధం లేని కొంతమంది కళారంగలోకి ప్రవేశించి కలరంగానికి చీడ పురుగుళ్ళా తయారై మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు తెస్తుంటే వారిని కట్టడి చేయలేని స్థితిలో కళారంగం ఉండిపోవాల్సి వస్తుంది.

రాగం తానం పల్లవి శృతి లయలు సరిగా రాకపోయినా రూపాయి కోసం కొందరు రూపాయి ఉందని కొందరు రూపాన్ని చూసి ఓర్వలేని వారు ఇంకొందరు అవకాశాలు రాక పోతే ఒక గోల వస్తే ఒక గోల ఇలా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్ని పరువు తక్కువ పనులు చేయడానికి కూడా నిస్సిగ్గుగా వెనుకాడని పరిస్థితి కి దిగజారి పోయారని చెప్పాలంటేనే ఆవేదన కలిగిస్తున్నారు. గ్రహపాటో తొందర పాటో లేక ఇంకెదయున కావచ్చు ఒక గాయకుడు చేతిలో మోసపోయిన గాయని జీవితం పై ఇంకెన్ని గాయాలు చేయాలని చూస్తున్నా రంటే వీరు గాయని గాయకులేనా లేక ఇంకెదయున అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సగటు మనిషి జీవితంలో ఏదో ఒక లోపం ఉంటుంది అది వారి కర్మాను సారం అనుభవించక తప్పదు.దీనిని కూడా ఈ పనికిరాని మేధావులు అనేక పెడ అర్థాలు తీయచ్చు వారి విజ్ఞత. మోసపోయేవారున్నంత వరకు మోసం చేసే వారు ఉండనే ఉంటారన్నది పెద్దల మాట.అయితే అంతిమంగా దేవుడు అనేవాడు తగిన శిక్ష విధిస్తాడు ఇది కర్మ సిద్ధాంతం. అందుకే మనిషి మంచిగా ఉంచుకొని మనస్సు చెడుగా ఉంచుకున్నందుకు అనతి కాలంలోనే తగిన ఇది జరిగిందని చెప్పక తప్పదు.దీనిని కూడా పరిహాసమే అంటే యద్భావం తత్భ్వవతి అనక తప్పదు. ఇలాంటి పరిస్థితిల్లో మనిషి లేకపోయిన మొబైల్ మాట్లాడుతుంది. మురిగిన పోయిన జనాలను ముంచిన ట్రస్ట్ లావాదేవీలు కొనసాగుతున్నాయి.ఇవేమి నేరం కాకా పోయే ఈ పెద్ద మనుషులకు.కళారంగలో అసలైన చీడ పురుగు ఎవరన్నది అందరికి తెలుసు అయినా వారు ఇస్తున్న ఇది కోసం అవసరాలు వారివి నిందలు పరాయి వారివి చేసి పబ్బం గడుపుకుంటుంటే గాయక లోకం గాడి తప్పిందా తప్పించారా అన్న ఆలోచనలు చేస్తున్నారు. ఇక పుస్తకావిష్కరణ పేరుతో ఒక పెద్ద డ్రామా కు తీసి ఎవరు పుస్తులో తెంపాలని చూస్తే తప్పు చేసినట్లు తెలిసాక తిప్పలు తప్పవని తానొక తపస్వీ అమ్మవారు ఫిలిస్తే పరుగులు తీస్తుంది పేదల దగ్గర పైసల కోసం పనికి మాలిన పనులు చేస్తూ పెద్ద పెద్ద ఫామ్ హౌస్ లు ఉన్నాయని పొగడ్తలు చెప్పుకుంటు పోరంబోకు పనులు అన్నా తప్పులేని పనులు చేసే ఓ పెద్ద మనిషి తన పెద్దరికానికి ఎక్కడ ఇబ్బంది వస్తుందో నని ఏ కొండూరు వైపు పరుగులు పెట్టి పరువు పోకుండా చేసుకుని ఇప్పుడు నిస్సిగ్గుగా అవేమి ఎవరికి తెలియదు అన్నట్లుగా పాడు కూతలు కూస్తుంటే కళామాతల్లి కంట కన్నీరు వస్తోంది. కాసులు కనకము ఉందని అవసరమైతే కాటికి పంపడానికి కూడా కాటికాపరి అయ్యి కీడు చేయగల కసాయివాడని కొందరు చెప్పిన కన్నాకూతురు అని కూతలు కూస్తే కారెక్కి కళామాతల్లి సేవలో కొనసాగాలని చూస్తే కళ్ళ ముందే కసాయి లాగా కీచులాట పెట్టుకుంటే కనీసం కట్టడి కాదు అడ్డుకోలేక పోయిన కిరాతకుడు నేడు కారుకుతలు కూస్తుంటే వీడి కసాయి తనంకు కనక దుర్గమ్మ తగిన శిక్ష వేయకపోదా అని కళారంగం కళ్ళప్ప గించుకుని చూస్తోంది. ఇక కళారంగలో ఇంతటి కీడు చేసి కానరాని లోకాలకు పోయిన వాడు మొదట గా కాలంమోపింది ఎక్కడో అన్నది అందరికి తెలుసు. ప్రేమ పేరుతో ఒకరు పెళ్లి పేరుతో ఒకరిని చెల్లి పేరుతో చెలి గా ఇంకొకరిని ఇలా చెండాలం పనులు చేసిన సంగతి సర్వ జనులకు తెలిసిన ఆ చెలి ముసుగులో ఉన్న చెలి బ్రతికి ఉండగా బాగోగులు చూడలేని గొప్ప మనవతా వాది తమ్ముడి ఆశయాలను కొనసాగించడానికి తిప్పలు పడుతున్నట్లు తప్పుడు కూతలు కూస్తున్న ఓ తుంటరి నాటి చెలి నేటి చెల్లి తో కలిపిచేయకూడని కుట్రలు చేస్తూ తనతో పాటు తనకు అనుకూలంగా ఉన్నవారితో కారుకూతలు కకూయిస్తూ కాలం గడుపుతుంటే ఈ పాడు లోకం చూస్తూనే ఉంది వీరి పాపపు పనులను. మంగళగిరి లో అడిగితే చెబుతారు ఈ మానవతి గురించి అయినా ఆ మానవతి మతిలేక నో లేక కళ్ళకు మైకం కప్పిందో అకౌంట్ ల గురించి కుస్తూ వాగు సెంటర్ ఎస్సై ఉన్నాడని ఆయన తలుచుకుంటే అందరి తాట తీస్తాడని తప్పుడు మాట్లాడుతుంటే ఆహా వీరేనా కళామాతల్లి బిడ్డలు అని కాండ్రించి ఉమ్మేసేలా ఉన్నారు కలాభిమానులు. ఇలా ఒకటి కాదు ఎన్నెన్నో చేస్తుంటే కేసులు నమోదు అయితే ఇక చివరికి కోలుకోలేని దెబ్బ తీస్తే సరిపోతుందని అందుకు అండగా ఉంటానని వీరి అసకు ప్రాణం పోసాడని ఆయన ఆశయం కూడా ఇదే నని అంటుంటే న్యాయనన్నది వీరికే సొంతమా లేక న్యాయానికి నూకలు చెల్లుబాటు పోయాయా అన్నది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. చివరికి వీరందరు కలిసి ఇంకెన్ని కుటుంబాలను కడతేరుస్తారో ఆ గాయని కుటుంబాన్ని ఏమి కళంకితం చేస్తారో లేక కానరాని లోకాలకు పంపుతారో ఆ కనక దుర్గమ్మ కరుణ పైఆధార పడి ఉంది మరి. చూడాలి ఎవరి భవితవ్యం ఏమిటన్నది .

# అయ్యా మీకు చేతులెత్తి మొక్కాల్సిందే..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"బలవంతుడ, నాకేమని పలువురితో నిగ్రహించి పలుకుట మేలా? బలవంతమైన సర్పము చలి చీమల చేత చిక్కి చావదె సుమతీ' అంటూ... ఏనాడో సుమతీ శతకకారుడు తన పద్యంలో చెప్పింది నిజమేనని అర్థమవుతోంది ఇక్కడ ఈ అధికారులు తీరు చూస్తే...ఒక అడవిలో చలిచీమల పుట్ట ఒకటి ఉండేది. చలిచీమలంటే, గండు చీమలు కావు. కుట్టకుండా ఊరికే మన ఒంటిమీద గబగబా పాకుతాయే, అలాంటి చీమలన్నమాట. వర్షం పడేముందు అవి గుంపులు గుంపులుగా బయలుదేరి ఒక చోటునుండి ఒక చోటికి మారిపోతుంటాయి కాబట్టే, వాటిని "చలి చీమలు" అంటుంటారు.అలాంటి చలిచీమల పుట్ట అడవిలో ఓ చెట్టు నీడన ఉండేది. వర్షం భయం అసలే లేని ఆ చెట్టు నీడలో చాలా సంవత్సరాల నుంచీ జీవిస్తోన్న ఆ చీమలు, వాటికి కావాల్సిన సకల సౌకర్యాలను ఏర్పర్చుకుని సుఖంగా జీవిస్తుంటాయి. కానీ రోజులెప్పుడూ ఒకేలా ఉండవంటూ, వీటికి కూడా కష్టాలు వచ్చాయి.ఎక్కడినుండి వచ్చిందో, ఒక పాము చెట్టు తొర్రలోకి వచ్చి చేరుకున్నది. ఎప్పుడైనా వాన పడిందంటే, ఆ పాము చెట్టుదిగి వచ్చేది; చీమల పుట్టలోకి దూరేది. చీమలు సన్నగా, ఇరుకుగా ఏర్పర్చుకున్న దారులను చీల్చుకుంటూ లోపలికి దూరేది. దీంతో చీమలు ఎంతో కష్టపడి కట్టుకున్న గోడలన్నీ కూలిపోయేవి. పాము దారి ఏర్పర్చుకుని వెళ్ళే క్రమంలో చాలా చీమలు చచ్చిపోయేవి. మరికొన్ని గాయాలపాలయ్యేవి, అవి ఎంతో కష్టపడి సంపాదించుకున్న ఆహారం కాస్తా మట్టిపాలయ్యేది.చీమలన్నీ కలిసి పాముకు చాలాసార్లు చెప్పిచూశాయి. తాము ఎంతోకాలం కష్టపడి, శ్రమకోర్చి కట్టుకున్న ఈ పుట్టను వదిలిపెట్టి, వేరే ఏదైనా మంచి తావును చూసుకుని వెళ్లిపోమని బ్రతిమాలాయి. మా పుట్టలోకి నువ్వు దూరినప్పుడల్లా తాము వేల సంఖ్యలో చచ్చిపోతున్నామని, తమమీద కాస్త దయచూపమని అవి వేడుకున్నాయి.అయినా పాము మనసు కొంచెం కూడా కరగలేదు, చలి చీమల బాధను అర్థం చేసుకోలేదు, వాటి గోడును పట్టించుకోలేదు. వర్షం వచ్చిన ప్రతిసారీ కావాలని పుట్టలోకే దూరేది. నవ్వుతూ, కావాలనే పుట్టలో అటూ, ఇటూ తిరుగుతూ సాధ్యమైనంత ఎక్కువ చీమల్ని చంపటం మొదలుపెట్టింది.పాము బాధను భరించలేని చీమలన్నీ ఒకరోజు సమావేశమై, ఎలాగైనా సరే ఆ పాము పీడను వదిలించుకోవాలని నిశ్చయానికొచ్చాయి. ఈసారి గనుక పాము వస్తే ఊరుకోకూడదని, కసితీరా కుట్టి చంపేయాలని గట్టిగా అనుకున్నాయి. మరికొన్ని రోజులకు వర్షం పడగానే, ఎప్పట్లాగే పాము చీమల పుట్టలోకి దూరింది.పాము పుట్టలోకి దూరగానే... అసలే కోపంగా ఉన్న చీమలన్నీ కలిసి ఒక్కసారిగా దానిమీద దాడిచేసి, దొరికిన చోటల్లా గట్టిగా కుట్టేశాయి. పాము అటూ ఇటూ కొట్టుకున్నా, విదిలించుకున్నా, దొర్లినా, ఏం చేసినా చలిచీమలు మాత్రం దాన్ని వదలిపెట్టలేదు. ఎన్ని చీమలు చనిపోయినా సరే, మిగిలిన చీమలన్నీ పామును గట్టిగా కుడుతూనే ఉన్నాయి. చివరికి తట్టుకోలేని పాము చచ్చిపోయింది. ఎట్టకేలకు చలిచీమలు ఆ విధంగా పాము పీడను వదిలించుకున్నాయి.ఈ కథలాగే ఈ రాష్ట్రంలో ఉన్న చిన్న పత్రికలను పాము చూసిన చందాన సమాచార శాఖా అధికారులు చూస్తున్నారని చెప్పక తప్పడం లేదు.ఈ వ్యాసం కొంత అసహనం అనుకున్న అపహాస్యం అనుకున్న కసాయి లాగా కుళ్ళుకున్న ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొంటూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన కూటమి ప్రభుత్వం లో అట్టడడుగున జరుగుతున్న అన్యాయం పై ఆవేదన చెందుతున్న అనేకమంది సంపాదకులకు సముచిత న్యాయం కోసం అందిస్తున్న కథనం...కాస్త ఓపిక తో చదవండి... చర్చించండి.. చంద్రబాబు నాయుడు నాయకత్వ సమర్థతపై సంపాదక వర్గం చిన్న చూపు చూడకుండా చేద్దాం... ఇంతకీ ఇక్కడ చలిచీమలు చిన్న పత్రికలు... చెట్టు అంటే ప్రభుత్వం.. పాము అంటే ప్రబుత్వం లో ఉన్న కొంతమంది అధికారులు. ఇక్కడ ప్రధానంగా ఈ సమాజంలో ఎంతో కొంత పరిజ్ఞానం కలిగి ప్రజా సంక్షేమం ఆశించి కొన్ని వేల పత్రికలు ప్రచురితం అవ్వడానికి నోచుకోలేక పిడిఎఫ్ కే పరిమితము అయ్యితే వందల సంఖ్యలో ఎంతో కొంత లక్షలు వేలు కాక పోయిన వందల సంఖ్యలో ప్రచురితమై చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ కాలాన్ని వెళ్లబుచుతున్నాయి.ఇవన్నీ ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకమూ కాదు అట్లని అనుకులమూ కాదు.పరిస్థితిలు స్థానిక అంశాలపై ఆధారపడి ఆయా అంశాల ప్రాతిపదికన అలా నెట్టుకుంటూ వస్తున్నవే. అయితే ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటీ చీమలు హాయిగా బ్రతకాడానికి చెట్టుకు తొర్ర వేస్తున్న పోనీలే బ్రతకమని జాలిగా అవకాశాలు ఇస్తుంది. అంటే చెట్టులాంటి ప్రభుత్వం. ప్రభుత్వం కూడా ప్రజల రక్తాన్ని చెమట గా మార్చి పన్నులు చెల్లిస్తే ఆ పన్నుల రూపంలో వచ్చిన పది రూపాయలను ప్రజా ప్రయోజనాల నిమిత్తం ఖర్చుచేస్తుంది.ఇక్కడ ఖర్చు చేయడానికి ప్రభుత్వా సానుకూలంగా ఉంది ఆ ఖర్చులు రూపంలో తీసుకున్న రూపాయిని తిరిగి పేపర్ ప్రింటింగ్ వేసి కొంత మనుగడ సాదించడానికి పత్రికా సంపాదకులు తమ చావు తాము చస్తూంటారు.అయితే ఇక్కడ ప్రభుత్వానికి ఇబ్బంది లేదు పత్రికలకు ఇబ్బంది లేదు కానీ ప్రబుత్వానికి పత్రికల మధ్య ఉన్న ప్రభుత్వం లో తాము కూడా భాగమే అన్న అధికార యంత్రాంగం పాములాగా వ్యవహరిస్తోందన్న తీరు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. ఎందుకు అలా అనవలసి వస్తుందంటే గత ప్రభుత్వం లో చిన్న పత్రిక లు చితికి పోయాయి.ప్రపంచాన్ని వణికించిన కరోనా కంటే నాటి కఠిన నిర్ణయాలతో కోలుకోలేని స్థితికి వెళ్లిపోయాయి. ప్రశ్నిస్తే ప్రాణాలకు దిక్కులేని స్థితి, కేసులతో సంకెళ్లు వేస్తారని భయం తో తల్లడిల్లిపోయాయి. పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిన విదంగా రాష్ట్రంలో ఉన్న చలి చీమలాంటి చిన్న పత్రికలు అన్ని ఒకటై తమ కలాన్ని ఎంతో కొంత పదును బెట్టి కథనాలను ప్రజలకు అందించి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ఉడతా భక్తిగా ఉపయోగపడ్డాయని చెప్పక తప్పలేదు. కూటమి ప్రభుత్వం కొలువు దీరి ఆరు నెలలు గడిచింది. ఎన్నో గండాలనుండి గట్టెక్కి నూతన సంవత్సరం లోకి అడుగు పెట్టింది కానీ చిన్న పత్రికలపై ఆంక్షల పేరుతో నాటి కంటే మరింత అట్టడడుగు స్థాయికి డిగజార్చే విదంగా అడుగులు వేస్తుంటే అయ్యో అని ఆవేదన చెందుతున్నారు. అక్రిడేషన్లలో అందరికి సమన్యాయం చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటే ఆ పక్రియ చేయాల్సిన అధికారులలో చిత్తశుద్ధి కొరవడి తీవ్ర అన్యాయం కు గురిచేస్తుంటే అయ్యో ఇలా అయితే ప్రభుత్వాని కి అప్రదిస్ట పాలు వస్తుందని సమాచారశాఖ మంత్రి పార్థసారధి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుక వెళ్లి కొంత వెసులుబాటు కలిగేలా చేసారని సంపాదక వర్గంలో ఉండగానే కార్డుల గడువులో ఒకరిద్దరి కసాయిల స్వార్థం తో గడువు ముగిసిన మరునాడు జీవో ఇస్తే ఆది అటు ఇటుగా ఎంత కాదన్నా కూటమి ప్రభుత్వానికి కొంత మచ్చ తెచ్చి పెట్టింది. ఇంత ఆలస్యంగా ఇవ్వడం వలన ప్రజాధనం ఏదయినా మిగిలి పోయిందా అంటే అబ్బే అదేమీ లేదంటా...ముందుగానే ఇస్తే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందాఅంటే అబ్బేఅదేమీ లేదండి అంటూ అడ్డగోలు మాటలు.ప్రజల్లోకి వెళ్ళేది ప్రభుత్వం లో ఉన్న పెద్దలైన ముఖ్యమంత్రి మంత్రులే గా...తిరుగు బాటు కానీ సమస్య ఉత్పన్నం అయితే పరిష్కరించేది వారే కదా. ఏసీ గడులక్ కూర్చుని కసాయి లతో కలిపి కుట్రలు చేసే అధికారులు కాదుగా.ఇలా కార్డుల నిర్లక్ష్యం తో కొంతమంది అపకీర్తి కొత్త సంవత్సరంలో మూటగట్టుకుంటుంటే ప్రకటనల జారీ లో చూస్తే పక్కున నవ్వుతోంది పాటక లోకం. అక్రిడేషన్ కార్డులు కు ఉన్న ఆంక్షలు ప్రకటన ల జారిలో కంటికి కనిపించకుండపోయాయి.మనుగడ అన్న మాటే ప్రాణానికం లేకుండా ప్రజాధనాన్ని దోచి పెట్టేందుకు సిద్ధం అయిపోయారు.జాబితా కూడా విడుదల చేసేసారు.ఈ జాబితా చూస్తే ఈ అధికార వ్యవస్థను చూసి జాలి పడాలో కింద జారీ పడిపోవాలో అర్థం కాని పరిస్థితి పత్రికా వ్యవస్థకు రావడం పెద్ద పొరపాటో గ్రహపాటో అనాలి. ప్రతి సంపాదకుడు నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ముద్రణ వేసి ప్రజా క్షేత్రం లోకి విడుదల చేస్తారు. నూతన సంవత్సరం అంటే జనవరి ఒకటోవ తేదీ ప్రకటన విడుదల చేసింది డిసెంబర్31వతేది.అంటే క్యాలెండర్ ఎప్పుడు ప్రింట్ అవ్వాలి...ఎప్పుడు బైటికి రావాలి.మళ్లీ జిరాక్స్ఇస్తారు...ఒక్క పేజీ ఇస్తారని పొద్దుపోనీ మాటలు ఒకటి మరి.ఈ ఆలస్యం వల్ల ఈ అధికారులు ఈ ప్రబుత్వానికి మేలు చేసి నిధులు మిగిల్చి నట్లా అంటే చచ్చి పోయిన అంటే థీ ఫంక్షన్ లో ఉన్న పత్రిక లకు కూడా పెద్ద పీట వేశారు. నిధులు కట్ట బెట్టడానికి అడ్డంకి ఏ నష్టం లేని అక్రిడేషన్ కార్డుల మంజూరులో ఇన్ని మతిలేని మాటలు ముప్పతిప్పలు పెట్టి మూలన ఉన్న జీవో లు తెచ్చి సంఘాల పేరుతో ముష్టి పనులు చేసే కసాయి నాయకుల కళ్ళల్లో ఆనందం చూసి వేలాది మంది గ్రామీణ జర్నలిస్టుల కళ్లలో కారం కొట్టడడమే అవుతుంది గా.. సంఘాల ముసుగులో కొట్టుకు చస్తూ కోట్లాది రూపాయల బకాయిలు డిగమింగిన వారికి కోర్టులకెక్కి కీచులాట లాడే వారికి ఈ రాష్ట్రంలో గుర్తింపు లేక ఆ నాయకుడికి నాలుగు అక్షరాలు రాకపోయినా ఓ కాగితం ఇస్తే చాలని ఉన్న ఈ అధికార వ్యవస్థ తో ఖచ్చితంగా కూటమి ప్రభుత్వాని కి మాయని మచ్చ తెచ్చి పెట్టె ప్రయత్నం జరుగుతుందనే ఆలోచన ముఖ్యమంత్రి సంబంధిత మంత్రి చేసి ఐఏఎస్ లు.కూడా అయ్యా ఇది ఎస్ అనండి అంటూనే అలాగే అని తల ఊపితే తమకు తిప్పలు తెచ్చిపెట్టక తప్పదని సంపాదక వర్గం సూచిస్తుంది. గత ప్రభుత్వాన్ని పదే పదే ఎత్తి చూపే అధికార యంత్రాంగం నేడు చేస్తున్న తప్పిదాలు కూడా సరియైనవి అంటే నాడు కస్తూరి అనే అధికారి చేసిన పని కూడా కరెక్ట్ గా అని అంటున్నారు.అప్పుడు ఆమె ఒక్కటే పనిస్మెంట్ అనుభవించాలి ఇప్పుడు వీరు చేసేది కరెక్ట్ అయితే...ఇలా కొంతమంది అధికారుల అత్యుత్సాహం వల్ల ఎవరో ఒకరే బలికాక తప్పదని అందుకే ఆలోచించి అద్భుతమైన పాలన అందిస్తున్న అమరావతి సృష్టికర్త నవ్యాంధ్రప్రదేశ్ రూపసిల్పి నారా చంద్రబాబు నాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు యువ ముఖ్యమంత్రి నారా లోకేష్ సౌమ్యుడు స్నేహశీలి పార్థసారధికిలకు పత్రిక ల నుంచి పెదవి విరుపు లేకుండా చూడాలని కోరుకుంటుంది పత్రికా లోకం.చలిచీమలాంటి చిన్న పత్రిక లతో మంచి చేసే మనసున్న ముఖ్యమంత్రి ని పాములాగా ఉహించు కునే ఓ చిన్న ఆలోచన కూడా రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు చేతులెత్తి మొక్కుతోంది సంపాదక వర్గం..కసాయిలకు కలమే సమాధానం చెబుతుందని కలాన్ని నమ్ముకుని ఉన్న వారు కోరుకుంటున్నారు.

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతిలో 2 వేల 733 కోట్ల పనులకు సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. సీఆర్డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారంపై నిర్ణయం తీసుకుంది. అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణ చేసింది.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచడంపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఆమోదించింది. ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.ఎస్ఐపీబీ ఆమోదించిన 1,82,162 కోట్ల పెట్టుబడులకు అమోదించింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా 5 సంస్థలు క్లీన్ ఎనర్జీలో 83 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం అమోదం తెలిపింది.కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడారు. గతంలో ఆగిపోయిన పనులను పునరుద్ధరించాల్సిన పరిస్థితి ఉందని, హడ్కో తదితర వాటితో కలిసి అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించామని అన్నారు. రూ.2,723 కోట్లతో రెండు ఇంజినీరింగ్ పనులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సూచనల మేరకు గత టెండర్లు రద్దు చేశామని, కొత్తగా టెండర్లు పిలవాలన్న సూచనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులకు ముందుకు రాని పరిస్థితి ఉండేదని, పెట్టుబడులు పెట్టిన సంస్థలు సగంలో ఆపేసి వెళ్లిపోయానని ఆరోపించారు. గతంలో ఏపీలో పెట్టుబడులకు అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు రాలేదని అన్నారు. ప్రస్తుతం కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపామని, పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించిదన్నారు. నంద్యాల, వైఎస్ఆర్ జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అదే విధంగా కర్నూలు జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో టాటా సంస్థ 400 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు ఆమోదించిందని అన్నారు. సౌరవిద్యుత్ ప్లాంటు ద్వారా రాష్ట్రానికి రూ.2 వేల కోట్ల పెట్టుబడులు, 1380 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుందని పేర్కొన్నారు. రిలయన్స్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు.చిత్తూరు జిల్లాలో బెటాలియన్ స్థాపనకు హోంశాఖకు 40 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గుంటూరు జిల్లాలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి, క్వార్టర్ల కోసం భూమిని కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రికి ఆరెకరాలు, వైఎస్ఆర్ జిల్లాలో టీడీపీ ఆఫీస్‌కు రెండెకరాలు లీజు విధానంలో ఇవ్వడానికి నిర్ణయించామని అన్నారు.

వజ్ర కొత్తూరుమండలం మంచినీళ్లు పేట

## సముద్ర తీర ప్రాంతంలో ఆలివ్ రెడ్లు తాబేలు మృతి



ప్రజా భూమి పలాస:

శ్రీకాకుళం జిల్లాలో ఆలివ్ రిడ్లీ తాబేలు మృతి కలకలం రేపుతుంది మండలం మంచినీళ్లు పేట సముద్ర తీర ప్రాంతానికి ఆలురెడ్లే తాబేలు కళేబరాలు గురువారం కొట్టుకు వచ్చాయి ఈ అరుదైన తాబేలు సముద్రంలో మృతి చెంది ఒడ్డుకు వచ్చాయి దీనిపై అధికారులు పరిశీలన చేయాలని పలువురు కోరుతున్నారు

# సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది.రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది.కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ప్రజాభూమి


# మరుగుదొడ్ల నిర్వహణ కచ్చితంగా జరగాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



నగరంలో ఉన్న మరుగుదొడ్లలన్నిటిలోనూ ఎటువంటి మరమ్మతులు లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా పటమట, బందర్ రోడ్డు, వారధి, నేషనల్ హైవే, లబ్బీపేట వాటర్ ట్యాంక్, ఆర్టీసీ లేబర్ కాలనీ, నైజాం గేట్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు .లబ్బీపేట లోని వాటర్ ట్యాంక్, గవర్నర్పేట వద్ద గల మరుగుదొడ్లను కమిషనర్ పరిశీలించి నగరపాలక సంస్థ సంబంధిత మరుగుదొడ్లు అన్నిటిలోనూ ఎటువంటి మరమ్మత్తులు ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచుతూ నిత్యం పర్యవేక్షిస్తుండాలని అన్నారు. నగరం పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అధికారులందరూ పర్యవేక్షిస్తూ చెత్త సేకరణ నిత్యం జరిగేటట్టు చూసుకోవాలని అన్నారు.

44వ డివిజన్లో, ఆర్టీసీ లేబర్ కాలనీలో గల ఔట్ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు, త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 55వ డివిజన్లో గల నైజాం గేటు వద్ద గల ఔట్ ఫర్ డ్రైన్ ను పరిశీలించి రైల్వే వారి సమన్వయంతో ఔట్ఫాల్ట్ డ్రైన్ నిర్మించాలని అన్నారు. విశాలాంధ్ర రోడ్డు వద్ద గల సెంట్రల్ డివైడర్ను పరిశీలించి నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రదేశంలో డివైడర్ ఎత్తును పెంచి, డివైడర్ లో పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణం లోని కాలుష్య శాతాన్ని తగ్గించే విధంగా, అవకాశం ఉన్న ప్రతి చోట పచ్చదనాన్ని పెంచాలని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు.

ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు

# విస్తృత ప్రజాప్రయోజన పనులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతిపై నిరంతర సమీక్ష
- ఉమ్మడి తనిఖీల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయండి
- డీపీఆర్‌లు, ప్రతిపాదనల రూపకల్పన ప్రక్రియ కీలకం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



జిల్లాలో విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ప్రాజెక్టులపై ప్రత్యేక చొరవ చూపాలని, ఇందుకు సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తు ప్రాజెక్టులు, వాటిని చేపట్టే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే, ఎన్‌హెచ్ఏఐ, జల వనరుల అభివృద్ధి, డ్రెయిన్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా మంజూరైన పనులు, వాటిలో పురోగతి, భవిష్యత్తులో చేపట్టే పనులు తదితరాలపై సమీక్షించారు. వివిధ పనులకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) త్వరితగతిన రూపొందించాలని, ఇందుకు అవసరమైన ఉమ్మడి తనిఖీల ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. రైల్వేతో సంబంధమున్న పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమృత్ భారత్ పథకం కింద నిధులు మంజూరు, సత్తెనపల్లి–కొంపల్లి రైల్వే లైను తదితరాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుణదల రైల్వే ఓవర్ బ్రిడ్జ్, సింగ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్, వాంబే కాలనీ వద్ద డబుల్ లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్, మధురానగర్ పప్పుల మిల్లు వద్ద డబుల్ లైన్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ తదితరాలపై సమావేశంలో చర్చించారు. తిరువూరు పట్టణంలోని అంతర్గత రహదారుల మరమ్మతుల పనులపైనా చర్చించి, సాంకేతిక అంశాల పరిష్కారానికి తగిన చొరవ చూపాలన్నారు. జగ్గయ్యపేట, నందిగామ పట్టణాలకు తాగునీటి సరఫరాతో వివిధ తాగునీటి పథకాలకు సంబంధించిన మరమ్మతులపైనా దృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు, డీపీఆర్‌లు రూపొందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులకు సూచించారు. అదేవిధంగా వెలగలేరు వద్ద హెడ్ రెగ్యులేటరీ గేట్స్ రీప్లేస్‌మెంట్, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకానికి మోటార్లు సమకూర్చే అంశంపైనా ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, సీపీవో వై.శ్రీలత, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్‌తో పాటు రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల స్థలం కొట్టేసిన వైసీపీ భూ కబ్జాదారులు

**పొలం అమ్ముతామని డబ్బులు తీసుకొని పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరింపులు**

**ఇంటిని తగల బెట్టారిని పోలీస్ స్టేషన్ వెళ్లిన బాధితులు.. బాధితులపైనే కేసు పెట్టిన పోలీసులు**

ప్రజాభూమి ,మంగళగిరి:

పల్నాడు జిల్లా గురజాలకు చెందిన ఆనందరావు విజ్ఞప్తి చేస్తూ..1992లోవికలాంగులు, దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో కబ్జా చేశారని.. తమను చంపేస్తామని బెదిరించి తమ స్థలాన్ని లాక్కున్నారని.. బిక్షాటనతో బ్రతుకుతున్న తమ స్థలం కొట్టేసిన వైసీపీ భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని తమ స్థలం తమకు ఇప్పించాలని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణలకు అర్జీ ఇచ్చి వేడుకున్నాడు.

పెదకాకాణి మండలం నంబూరులో ఉన్న తన పొలం అమ్మకానికి మహేశ్వరెడ్డి అనే వ్యక్తి తమ వద్ద నుండి రూ. 12 లక్షలు అడ్వాన్స్ గా డబ్బులు తీసుకున్నాడని.. మిగిలిన డబ్బులు తీసుకెళ్లి పొలం అగ్రిమెంట్ చేయమంటే చేయకుండా తమను ఇబ్బంది పెడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని పొలాన్ని అగ్రిమెంట్ చేసేలా చూడాలని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన పల్లా వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. చిత్తూరు జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్పరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో తమ పొలంలో ఉన్న ఇంటిని అందులో ఉన్న సామాన్లను పూర్తిగా తగలబెట్టారని దీనిపై నింధితులమీద పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు తమ ఫిర్యాదును తీసుకోకుండా తగలబెట్టినవారికి వత్తాసుగా తమపైనే తిరిగి కేసుపెట్టారని.. దీనిపై విచారణ జరిపి అసలు నింధితులకు శిక్షపడేలా చేసి వారికి సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశాడు.

గుంటూరులో తాను కొనుగోలు చేసిన స్థలాన్ని అక్రమంగా మరోకరి పేరుమీదకు మార్చారని.. ఈ అక్రమానికి ఒడిగట్టిన మోసగాళ్లపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సికింద్రాబాద్ కు చెందిన చీకటి నవీన్ అనే వ్యక్తి నేడు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విన్నపించాడు.

గుంటూరు జిల్లా రెడ్డిపాలెంకు చెందిన పోకా నాగేంద్రమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తాము ప్రకాశం జిల్లా పొదిలిమండలంలో అంభవరపు నారాయనరెడ్డి అనే వ్యక్తి వద్ద 4 ఎకరాలు పొలం కొనుగోలు చేశామని రెండు ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసి మిగిలిన భూమిని రిజిస్టర్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని.. తమకు మిగిలిన డబ్బులు ఇవ్వకుండా భూమి రిజిస్టర్ చేయకుండా ఉన్నాడని.. దయ చేసి సమస్యను పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నేతలు స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. గత పాలకులవలే, ఆ ప్రభుత్వంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో కానిస్టేబుల్ అభ్యర్థుల నియామానికి పెట్టిన పరీక్షా ప్రశ్నా పత్రంలో తప్పులు ఉన్నాయని.. దాంతో ఈవెంట్స్ కు క్వాలిఫై అవ్వాల్సిన అభ్యర్థులకు మార్కులు తగ్గి పరిక్షలో అన్ క్వాలిఫై అవ్వడంతో ఈవెంట్స్ కు వెళ్లే ఛాన్స్ మిస్ అయ్యిందని.. ఈ విషయాన్ని ఎన్నిసార్లు వైసీపీ నేతలకు చెప్పడానికి వెళ్లినా వారు తమ గేటు కూడా దాటనిచ్చే వారు కాదని.. ఇదే తమకు చివరి అవకాశమని.. ఇప్పటికే వయసు దాటిపోతుందని దయ చేసి గత ప్రభుత్వంలో జరిగిన తప్పును సరిచేసి తమకు కానిస్టేబుల్ నియామకాల్లో ఈవెంట్స్ లో పాల్గొనే అవకాశం కల్పించి కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు నేడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆంగ్లనామ నూతన సంవత్సరం ఆత్మీయ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





ఆంగ్లనామ నూతన సంవత్సరం సందర్భంగా కాకినాడలో శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆత్మీయ సమావేశని సంఘం గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పుట్టా భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కాకినాడ రూరల్ అర్బన్ విశ్వబ్రాహ్మణ సంఘం స్వర్ణకారుల సంఘం తామరపల్లి దుర్గాప్రసాద్,బ్రహ్మశ్రీ నవర శ్రీను పాయకరావుపేట వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కొత్తల నానాజీ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని దానికి అందరూ కృషి చేయాలని, మనకు ఎన్ని సంఘాలు ఉన్నాయి మనం మాత్రం ఒక తాటిపై నడవాలని దాని అభివృద్ధికై నిరంతరం మనం పోరాటం సాగిస్తూనే ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం స్వర్ణకారుల సంఘం సోదరులందరికీ పూలమాలలతో సాలువలతో సత్కరించడం జరిగింది.అనంతరం కేక్ కటింగ్ చేసి ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కాకినాడ జిల్లా శ్రీ విరాట్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం రి నె 497/24 అధ్యక్షులు బ్రహ్మశ్రీ పెంటపాటి వీరబాబు,జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ నెల్లిపూడి ఉదయ్, క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ బ్రహ్మశ్రీ గండేపల్లి బాబూరావు, జిల్లా లీగల్ అడ్వైజర్ బ్రహ్మశ్రీ పెదగాడి వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ నాగోజు రుద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సాయిబాబు,జిల్లా సహాయ కార్యదర్శి కొసన నారాయణమూర్తి, జిల్లా కోశాధికారి బ్రహ్మశ్రీ గోడి సత్తిబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి బ్రహ్మశ్రీ మండా బ్రహ్మాజీ,జిల్లా ప్రచార కార్యదర్శి బ్రహ్మశ్రీ కాగిత నాగేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెదురుపర్తి గాయత్రీ అప్పాజీ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జవ్వాది మణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ రామోజు సంతోష్, జిల్లా గౌరవ సలహాదారు బ్రహ్మశ్రీ వేమవరపు చినబాబు,సహాయ కార్యదర్శి జిల్లా బ్రహ్మశ్రీ కొసనాని నారాయణమూర్తి,సహోదరులు బ్రహ్మశ్రీ వి.రామకృష్ణ, బ్రహ్మశ్రీ దువ్వాడ కనకరాజు,జిల్లా యువజన సంఘం ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ సారంపాటి లోవాచారి, జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ అనుమంచిపల్లి బ్రహ్మాజీ, పిఠాపురం మండల అధ్యక్షులు ద్వారపూడి సత్తిబాబు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూతనిస్తాం : మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



పర్యాటకాభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో అందులో భాగంగా హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేయాలని, హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత కోరారు. గురువారం కేబినెట్ సందర్భంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయం రెండో బ్లాక్ మొదటి ఫ్లోర్ లోని ఛాంబర్ కు వెళ్లి మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సవిత చేనేత, జౌళి శాఖకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ కు వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన పర్యాటక పాలసీ 2024-29 ప్రకటించిన నేపథ్యంలో తదనుగుణంగా రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తోంది.. ఈ నేపథ్యంలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పర్యాటక శాఖతో కలిసి ముందుకు వెళ్లేందుకు సహకరించాలని మంత్రి సవిత కోరారు. ప్రధానంగా టూరిజం సర్క్యూట్ లలో భాగంగా సమీపంలోని హ్యాండ్ లూమ్ క్లస్టర్ ను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక స్థానికంగా ఉండే హస్తకళలకు ప్రాచుర్యం కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను కోరారు. తద్వారా నేతన్నలకు, హస్త కళాకారులకు అండగా నిలిచేందుకు ఉపకరిస్తుందన్నారు. అందుకు మంత్రి దుర్గేష్ సుముఖంగా స్పందించారు. హస్తకళలను, చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కకరిపైనా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో లేపాక్షి, ఆప్కో, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేందుకు తమ వంతు కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన వారిలో హ్యాండ్ లుమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత, ఐఏఎస్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, ఐఏఎస్, ఎండీ తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్.

ప్రజాభూమి, లేపాక్షి:



లేపాక్షి వీరభద్రలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిపై తాను చేపట్టిన కార్యాచరణ వివరాలను వారికి తెలియజేశారు. లేపాక్షి ఆలయానికి పర్యాటకులను పెంచడమే ప్రధాన లక్ష్యంగా తాను కృషి చేస్తున్నట్లు వారికి తెలిపారు. అదేవిధంగా వీరభద్రాలయానికి ఆదాయాన్ని పెంచేందుకు చేపట్టిన ప్రణాళికను వివరించారు. అందులో భాగంగా స్కానర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లతో చర్చించారు.

# శ్రీవారిమెట్టు సమీపంలో ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

## మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం..!

## అడవిలోని మరికొంత మంది కోసం టాస్క్ ఫోర్సు తీవ్రంగా గాలింపులు..

ప్రజా భూమి, చంద్రగిరి:




తిరుపతి జిల్లా శ్రీవారిమెట్టు సమీపంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్ ల మార్గనిర్దేశంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి. విష్ణువర్ధన్ కుమార్ టీమ్ బుధవారం చంద్రగిరి మండలం, బాకరాపేట రేంజిలోని నాగపట్ల బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు శ్రీవారిమెట్టుకు పడమర వైపుకు చేరుకునే సరికి ముగ్గురు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే సరికి ఒక వ్యక్తి దుంగను పడేసి పారిపోగా, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేశారు. అక్కడ మూడు దుంగలను సేకరించి, అరెస్టు చేసిన ఇద్దరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వీరిపై టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. విచారణలో మరికొంత మంది స్మగ్లర్లు నిషేదిత అటవీ ప్రాంతంలో ఉన్నట్లు తెలియడంతో వారి కోసం టాస్క్ ఫోర్సు సిబ్బంది తీవ్ర గాలింపులు చేపట్టారు.

# నేడు నారావారిపల్లి లో మేగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోండి:పులివర్తినాని!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరిమండల పరిధిలోని నారావారిపల్లిలోటీటీడీ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించే మేగా జాబ్ మేళాను చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో అర్హులైన యువతి యువకులు మీ భవిష్యత్తు మార్పు మీ చేతుల్లోనే ఉందనిప్రతి ఒక్కరుసద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మేగా జాబ్ మేళా ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమంలో సుమారు 20 కంపెనీలు ధ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను కలిసి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కూడా ఎంపీకి తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎంపీ తెలియజేయగా, జిల్లా ఎస్పీ కూడా ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మని ఎంపి శుభాకాంక్షలు తెలుపగా, జెసి కూడా ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.







ప్రజాభూమి



## భూ సమస్యల పరిష్కారానికి టిడిపి పూర్తిస్థాయిలో సహకరిస్తుంది

ప్రజాభూమి,టి.నరసాపురం




మండలంలోని రాజుపోతేపల్లి సచివాలయం వద్ద టీడీపి నాయకులు,మాజి జెడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు గురువారం ఘనంగా జరిగాయి. ఎప్పటినుండో పేరుకుపోయిన భూ సమస్యలను స్థానిక తహసీల్దార్ తో చర్చించి త్వరిత గతిన సమస్యలు పరిష్కరించడానికి రెవిన్యూ అధికారులకు తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ సాయిబాబు, రెవిన్యూ అధికారులు బి. హరిబాబు,ప్రసాద్, టీడీపి నాయకులు జగ్గవరం పి.ఎ. సి.ఎస్ మాజీ అధ్యక్షులు బొంతూ సత్యనారాయణలతో పాటు అధిక సంఖ్యలో రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మా ఊరుకి తారురోడ్డు వేయండి

### మంగయ్యపాలెం గ్రామస్తుల వినతి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

మా ఊరికి తారు రోడ్డు నిర్మించమంటూ ఆ గ్రామస్తులు ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతిపత్రం అందించారు. మండలంలోని నిమ్మలగూడెం,మంగయ్య పాలెం పంచాయతీలకు చెందిన గ్రామస్తులు పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు,ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఐటిడిఏ అధికారులకు వినతి పత్రం అందించారు. మారుమూల ఏజెన్సీ గ్రామం దండిపూడి నుంచి బొత్తప్పగూడెం అడ్డరోడ్ వరకు గల రహదారి శిధిలమైపోయినందున, తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా మంగయ్యపాలెం పంచాయతీకి తారురోడ్డు అనేది ఇప్పటి వరకు లేకపోవటం హాస్యాస్పదం అన్నారు. నిమ్మలగూడెం వరకు అనేక సంవత్సరాలుగా గోతులుమయమైన రహదారి వల్ల ఈ ప్రాంతపు ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్య అవసరాల నిమిత్తం బయటకు వెళ్ళవలసినవారు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో ఈ బాధలు మరింత వర్ణనాతీతంగా ఉంటున్నాయని చెప్పారు. రెండు పంచాయతీలు కలుపుకొని వెళ్లే ఈ మెయిన్ రోడ్డుపై పోగొండ ప్రాజెక్టు సందర్శనానికి వచ్చే సుదూర సందర్శకులు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గమనించి మా ప్రాంతానికి తారు రోడ్డు సౌకర్యం కల్పించవలసిందిగా వినతి పత్రంలో వేడుకున్నారు.

## పాఠశాల అభివృద్ధికి సిబ్బంది, కమిటీ సభ్యుల భాగస్వామ్యం అవసరం.

### - మండల విద్యాశాఖ అధికారులు బాబురావు, నరేంద్ర రాయ్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల భాగస్వామ్యంఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారులు టి. బాబురావు, సిహెచ్.నరేంద్ర రాయ్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ విధులు – బాధ్యతలపై మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం కమిటీల చైర్మన్లు హాజరై, పాఠశాలల అభివృద్ధికినిర్వర్తించవలసిన బాధ్యతలపై చర్చించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారులు టి బాబురావు, సిహెచ్.నరేంద్రరాయ్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం, భాగస్వామ్యం అవసరమని అన్నారు. పాఠశాలల అభివృద్ధితోనే విద్యార్థుల అభివృద్ధి తద్వారా సమాజాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు. ఈ మండల స్థాయి శిక్షణ కార్యక్రమంకు హాజరైన ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీ చైర్మన్లు పాఠశాల స్థాయిలో ఈనెల మూడవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు రిసోర్స్ పర్సన్స్ గా పి. శ్రీనివాసరావు, కె.బ్రహ్మాజీ, ఎం. బాలాజీ, కె.మోహన్రావు వ్యవహరించారు.

## అధికారులకు క్యాలెండర్ డైరీలు అందజేసిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

ప్రజాభూమి, వీ.ఆర్.పురం



నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ చింటూరులోని సబ్ కలెక్టర్, పి ఓ ఐ టి డి ఏ అపూర్వ భారత్ కు, అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా లను, మర్యాద పూర్వకంగా కలిసి జె కె సి ట్రస్ట్ క్యాలెండర్, డైరీలను అందజేశారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో ఉన్నత ఆశయాలతో ప్రజా సంక్షేమ దిశగా అందరం కలిసి పని చేయాలని, కొత్త ఒరవడితో ముందుకు పోవాలని శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజా క్షేమమే ధ్యేయంగా మునుముందుకు నడవాలని, అధికారులకు జమాల్ ఖాన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైకిల్ ని ఢీ కొట్టిన లారీ.. వ్యక్తి దుర్మరణం

ప్రజభూమి,జీలుగుమిల్లి



అతి వేగంగా వచ్చిన లారీ ముందు వెళ్తున్న సైకిల్ని వెనుక నుంచి ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం జాతీయ రహదారిపై గురువారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దర్భగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల సోమిరెడ్డి (70) నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి జంగారెడ్డిగూడెం వెళ్లి నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి తిరిగి దర్భ గూడెం వచ్చి సెంటర్లో పెట్టిన సైకిల్ తీసుకొని ఇంటికి వెళుతున్నాడు. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఏపీ 39 టియన్ 1819 నెంబర్ గల లారీ సైకిల్ని డి కొట్టడంతో పైడిమర్ల సోమిరెడ్డి లారీ వెనుక చక్రాల కింద పడిపోయాడు. దీంతో తల పగిలి ఛిద్రమైపోయి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి నవీన్ కుమార్ తెలిపారు.

## పాలకుంట గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని పాలకుంట గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ఇన్ చార్జి పివో పి. ధాత్రిరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులకు పుస్తకాలు , పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు అంతా ఉన్నతస్థాయికి చేరుకోవాలనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యాప్రమాణాలపై విద్యార్థినులతో మాట్లాడారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఆదిశగా చదువుపై పూర్తిశ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల వసతిగృహ ఆవరణను పరిశీలించారు.

## ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఛాంబర్ లో రెడ్డి అప్పల నాయుడును కలిసిన ఆర్టీసీ ఉన్నతాధికారులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు



ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఛాంబర్ లో రెడ్డి అప్పల నాయుడును గురువారం ఆర్టీసీ ఉన్నతాధికారులు పలువులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు..తొలుత రాష్ట్ర చైర్మన్ శ్రీ కొనకళ్ల నారాయణరావుని వారి ఛాంబర్ నందు రాష్ట్ర డీజీపీ ఏపీఎస్ఆర్టీసీ ఎండీ తో కలసి విజయవాడ జోనల్ చైర్మెన్ రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ యం.డి.ప్రసాధ్, జోనల్ అధ్యక్షులు యం.యస్.రావు, జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు, రాష్ట్ర పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కేదారేశ్వర రావు, పలు యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు..

## గిరిజన సంక్షేమానికి ట్రైకార్ కార్యక్రమాలతో కృషి

### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన సంక్షేమానికి ఉద్దేశించబడిన ట్రైకర్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధికారులను కోరారు. కె.ఆర్.పురం, ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ట్రైకార్ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్ చార్జీ ఐటిడిఏ పివో పి. ధాత్రి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ట్రైకర్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని జెసి పి. ధాత్రిరెడ్డి పేర్కొన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు వలసలు పోకుండా స్వయం ఉపాధిపొందేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఐటిడిఏ ఎపివో పివిఎస్ నాయుడు, పలువురు సెక్టార్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఏజెన్సీ మండలాలలోని మండల స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్లు, యంపిడివోలతో పిసా ఎన్నికల ఏర్పాట్లుపై సమీక్షించారు.

## గిరిజన యువత ఉపాధికి ట్రైకార్ చేయూత

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




గిరిజన యువత ఉపాధి కల్పనకు వివిధ శిక్షణా కార్యక్రమాలను రూపొందించవలసి ఉందని పోలవరం శాసనసభ్యుడు బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ సమావేశ మందిరంలో గురువారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి గిరిజన యువత ఉపాధి, శిక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైకార్ నిధులు, యువత శిక్షణా కేంద్రం అభివృద్ధిపై అధికారులను నివేదికలు అందించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ యువత శిక్షణా కేంద్రం ద్వారా నిరుద్యోగ గిరిజన యువతకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఉపాధి కల్పించడానికి ట్రైకార్ ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. గిరిజన యువత ఉపాధి, శిక్షణ అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి, గిరిజన యువతకు అండగా నిలవాలని అన్నారు. గత ప్రభుత్వం ఐటీడీఏలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఐటీడీఏలు గిరిజన ప్రజలకు, యువతకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అన్నారు. అనంతరం గ్రీవెన్స్ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డితో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

## రావి ఆకుల పైన దేశ నాయకులు చిత్రాలు

ప్రజా భూమి, కామవరపుకోట





ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడుకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని రాఘవరాజు అక్షయ గంగా భవాని తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు శిక్షణలో రావి ఆకుపై భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సాంఘిక సంస్కర్త శ్రీమతి సావిత్రి భాయి పూలే చిత్రాన్ని గీసి అందరిచేత అభినందనలు అందుకున్నట్లుఆయన చెప్పారు. **సావిత్రిబాయి పూలే** (1831 జనవరి 3– 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా ఆయన చెప్పారు.

## రాగి పంట సాగు పై రైతులకు అవగాహన

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని చోళసముద్రం రైతు సేవా కేంద్రం , కొండూరు లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాగి పంట సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీలత మాట్లాడుతూ, ప్రతి రైతు రాగి పంటను సాగు చేయాలని ,సాగు చేసిన విత్తనాలను, రాగి కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక క్వింటాకు 4290 రూపాయలు మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. రాగి పంటను సాగు చేయడం ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడితో దిగుబడులు గణనీయంగా సాధించవచ్చునని, రాగిని ఆహారంగా తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. 2–5 కిలోల విత్తనం 5 సెంట్ల నారు మడి చేసుకొని 21 రోజుల తరువాత ప్రధాన పొలంలో నాట్లు వేయడం వల్ల అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. రాగిలో కలుపు సమస్య తక్కువగా ఉంటుందని, కలుపు నివారణకు పెండిమితాలిన్ వాడలని సూచించారు. ఎరువులను రైతులు కాంప్లెక్స్ రూపంలో కాకుండా సూటి ఎరువులు రూపంలో 12 కిలోల నైట్రోజన్, 12 కిలోల ఫాస్ఫరస్, 8 కిలోల పొటాష్ దుక్కిలో వేసుకోవాలని ,రైతులకు సూచనలు , మెళుకువలు తెలిపారు. అదేవిదంగా రైతులు వరి పంట నాట్లు త్వరగా వేసుకోవాలన్నారు.ఆలస్యం అయితే దిగుబడి తగ్గుతుంది. జింక్ లోపం కూడా ఆశిస్తుందని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ పుష్పలత , ఆర్ ఎస్ కె సిబ్బంది ముత్యాలప్ప, సుమియా బాను లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు ఆదర్శప్రాయం! అరుణ్ కు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం



సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని చిలమత్తూరు మండల విద్యాశాఖ అధికారులు పద్మప్రియ, సల్మాన్ రాజు పేర్కొన్నారు. అటు విద్యాభివృద్ధి... ఇటు సమాజ శ్రేయస్సుకు ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమన్నారు. మండల పరిధిలోని సంజీవరాయనిపల్లిలో ఎంటిఎస్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న అరుణ్ పదవీ విరమణ పొందగా గురువారం ఎంఈఓ లు పద్మప్రియ, సల్మాన్ రాజుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిలమత్తూరు ఉర్దూ పాఠశాలలో నిర్వహించిన సన్మార కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని, విద్యాభివృద్ధికి తమ వంతు అంకితభావంతో పని చేయాలన్నారు. ఉపాధ్యాయుడు అరుణ్ రెండు సంవత్సరాలు పనిచేసినా విధి నిర్వహణలో ఆయన స్ఫూర్తి దాయకమన్నారు. ఎంతకాలం పని చేశామని కాదని, విలువకులకు కట్టుబడి ఉపాధ్యాయులు, విద్యార్థుల మన్నలను పొందగలిగారన్నారు. ఎక్కడైనా ఉపాధ్యాయులు సెలవుల్లో ఉంటే మేము చెప్పిన వెంటనే ఏమాత్రం బాధపడకుండా హాజరయ్యే వారన్నారు. ఈ సందర్భంగా అరుణ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పీ.డీ.ఎస్.యు విద్యార్థి సంఘం పోరాట ఫలితంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు

### బి. సిద్దు రాష్ట్ర సహాయ కార్యదర్శి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఉమ్మడి కూటమి తెలుగుదేశం ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పిడి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించమని, ఆ పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్రంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఉమ్మడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నారని. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న బడుగు, బలహీన, అణగారిన పేద వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఈ పథకం మేలు చేస్తుందని.గత ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయమన్న అమలు చేయలేదని. ఉమ్మడి కూటమి తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కాలేజీలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని అన్నారు.

## అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

### 14 లక్షల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



ప్రజాభూమి, కాకినాడ రూరల్

కాకినాడ గుడారిగుంట లోని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో సుమారు 14 మందికి 14లక్షల5 వేల 479 రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కు లను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, ఆర్థిక భారంతో ఉన్న ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్ రాగంపేట సర్పంచ్ చిట్టిబాబు జన్మదిన వేడుకలు



ప్రజా భూమి గండేపల్లి.

ప్రజా సేవకుడు, తెదేపా నాయకుడు జడ్. రాగంపేట సర్పంచి కందుల చిట్టిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం 59 సంవ త్సరంలోనికి అడుగుపెట్టిన ఆయనకు తెదేపా నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, కేక్‌లను తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం తన అన్న స్వర్గీయ కందుల కొండయ్య దొరతో ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం నేటికీ ప్రజల ఆధారాభిమానాలతో కొనసాగుతుందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడుగా, ఆత్మ చైర్మన్ గా, 30 సంవత్సరాలుగా ప్రత్యేక్షంగా, పరోక్షంగా గ్రామ సర్పంచిగా పని చేసానని అన్నారు.కానీ ప్రజా సేవలో ఉన్న సంతోష దేనిలో నూ లేదని, జీవితాంతం నన్ను ఆదరించే ప్రజల, అభిమానుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యాక్రమం లో నీలాద్రి రావు పేట తెలుగుదేశం నాయకులు, కందుల విజయ్, వినయ్, సాయి, రాంబాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారుల పట్ల పోక్సో చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఈఓ నాయక్




ప్రజాభూమి గండేపల్లి.

రాష్ట్రంలో చిన్నారులపై అత్యాచారాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఫోక్సో చట్టాన్ని తీసుకొచ్చిందని ఎంఈఓ కేహెచ్ నాయక్ అన్నారు.గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యా యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ డిసిడిఓ పి ఉమా మహేశ్వరి హాజరై మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు ప్రతి ఒక్కరూ ఇది మన బాధ్యత అని దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో చదువుతోపాటు ప్రస్తుతం జరుగుతున్న అఘాయిత్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి టు కోమటి వెంకటరెడ్డి,మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకార చేసిన వేణుసురేష్

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ అభివృద్ధి కమిటీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ వేణు సురేష్, ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి బైక్ ర్యాలీగా వెళ్లి గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్నెంట్ సుజాత. సమక్షంలో మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ ప్రమాణ స్వీకారం కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది కూటమి కూటమి ప్రభుత్వంలో పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్లెక్సీలు వివాదంతో తెలుగుదేశం పార్టీ అధినాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్లెక్స్ లేకపోవడంతో వివాదంతో స్పదంగా మారి వాయిదా వేయడం జరిగింది ఈరోజు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సమక్షంలో బైక్ ర్యాలీతో గవర్నమెంట్ హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రి రావడంతో పిఠాపురం గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీలో భాగంగా తెలుగుదేశం పార్టీ నుంచి వేణు సురేష్ డైరెక్టర్గా గురువారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండేపూడి సూర్యప్రకాష్ ఓం సత్తిబాబు నామ దొరబాబు కౌన్సిలర్లు అల్లవరంనగేష్ నల్లశ్రీను బంగారు బాబు పిల్లి చిన్న భారీ స్థాయిలో టిడిపి నాయకులు పాల్గొన్నారు





## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయాలి

### అధికారుల ఆదేశించిన కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రోడ్ల పనులు మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు, వేములపాలెం, పెద్దిపాలెం, ఉత్తరకంచి గ్రామాల్లో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ఆక్సిజన్ ప్లాంట్, గైనిక్, మెటర్నిటీ, చిన్న పిల్లలు వార్డులను, మరుగుదొడ్లను పరిశీలించి, వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసుతి వార్డులో వైద్య సేవలు పొందుతున్న మహిళతో మాట్లాడి హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు, వైద్యుల ప్రవర్తన, భోజన వసతి వంటి వివరాలను ఆరా తీశారు. అనంతరం లంపకలోవ మీదుగా వేములపల్లి చేరుకుని గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలను పరిశీలించారు. నూతన పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి నూతన పాఠశాల భవనం నిర్మాణ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ఉత్తరకంచి గ్రామంలో పల్లె పండుగ పంచాయతీలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారితో ముచ్చటించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి దినం సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.అనంతరం ప్రత్తిపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి, నూతన భవనానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ప్రత్తిపాడు మండలంలో మంచి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గౌరవ ప్రత్తిపాడు శాసనసభ్యులు సూచనలు మేరకు ప్రత్తిపాడు మండలానికి సంబంధించి వివిధ గ్రామాలను ఆనుకుని ఉన్న గిరిజన ఆవాసాలకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రధానంగా గోకవరం, లంపకలోవ నుంచి రౌతుపాలెం, వేములపాలెం, పెద్దిపాలెం నుంచి ఉత్తరకంచి ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వేములపాలెంలో 1969 లో నిర్మించిన ఎంపీపీ స్కూల్ కు సంబంధించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను పంపించి నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీహెచ్ఎస్ డా. ఎస్.స్వప్న, ప్రత్తిపాడు సీహెచ్సీ వైద్య అధికారి డా.డి. సౌమ్య మైకెల్, ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్. కుమార్ బాబు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్. రత్నం రాజు, పెద్దిపాలెం పీహెచ్సీ వైద్య అధికారి డా.యశస్వీ కొండేపూడి అధికారులు పాల్గొన్నారు.

## ప్రగతి నారీ సంఘం (పిఎన్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభం

### విజేతలకు బహుమతులు పంపిణి






ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రగతి నారి సంఘం పిఎన్ఎస్ రాష్ట్ర కమిటీ జనవరి 2 నుండి 6 వ తేది వరకు సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించాలని పిలుపులో భాగంగా పిఎన్ఎస్ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ శాంతినగర్ లో గురువారం సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి వరలక్ష్మి,వి మంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ఆంధ్రప్రదేశ్లో మద్యపాన నిషేధం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా కాకినాడ శాంతినగర్ మహిళలు పోటీలలో పాల్గొనగా అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎస్ కమిటీ సభ్యులు బి పద్మ, ఆర్ పద్మ, రమ్య సాయి, సునీత దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాలలో ఉన్న రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే.....


### ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆయా గ్రామ ప్రజలు నియోజకవర్గ రహదారులపై దృష్టి సారించిన ప్రత్తిపాడు డు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు

ప్రత్తిపాడు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో నియోజక వర్గ శాసనసభ్యురాలు దెబ్బతిన్న రోడ్ల పునఃనిర్మాణంపై దృష్టి సారించారు. దెబ్బ తిన్న రోడ్లు నిర్మాణములకు అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే సత్య ప్రభ విజయవంతం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపు తున్నారు.అందులో భాగంగా గురువారం ప్రత్తిపాడు మండలం లో ఉత్తర కంచి, పెద్దపాలెం గ్రామాలకు చెందిన గ్రామస్తులు ప్రత్తిపాడులో ఎమ్మెల్యే ఇంటికి తరలివచ్చి ఎమ్మెల్యే సత్య ప్రభను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ జయహో అంటూ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మండలంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణమునకు అవసరమైన నాలుగు కోట్ల రూపాయలను ఎమ్మెల్యే మంజూరు చేయించారు అన్నారు . ఉత్తర కంచి నుండి పెద్దిపాలెం వరకు సి.సి రోడ్ (2.10 కి మీ ) నిర్మాణంకు 1 కోటీ 50 లక్షల రూపాయలు, పెద్దిపాలెం నుండి గోకవరం వరకు సీసీ రోడ్డు (0.90 కి మీ )-మరియు బీటీ రోడ్ (1.50 కి మీ ) నిర్మాణాలకు 1 కోటి 30 లక్షల రూపాయలు, గోకవరం, వేములపాలెం నుండి రౌతుపాలెం వరకు బీటీ రోడ్డు (1 కి మీ ) నిర్మాణమునకు 40 లక్షల రూపాయలు, లంపక లోవ ఆర్ అండ్ బి నుండి రాయవరం వరకు బీటీ రోడ్డు (2.50 కి మీ ) నిర్మాణమునకు 80 లక్షలు రూపాయలు మంజూరు చేయించారన్నారు.. ఎప్పటినుండో రోడ్డు ధ్వంసం అవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ కి రుణపడి ఉంటామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మురారి గ్రామ వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ యువకులు మృతి చెందారు.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జాతీయ రహదారిగండేపల్లి మండలం మురారి గ్రామం గుబ్బాలమ గుడిమలుపులో ఇద్దరు యువకులు మోటార్ సైకిల్ పై రాజమహేంద్రవరం వైపు వెళుతుండగా వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్ చంద్రకు(21) బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు.మరో యువకుడు రాజమహేంద్రవరం మోరంపూడి కి చెందిన లింగం సంతోష్ కుమార్ (20) రాజనగరం జిఎస్ఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తో మృతి చెందాడు. గుద్దిన వాహనం కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జైలుకు వెళ్ళిన జగన్ తన అనుచరులను జైలుకు పంపించేందుకే అవినీతిని ప్రేరేపించారు

### పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల ఎద్దేవా



ప్రజా భూమి తుని

జైలు కు వెళ్ళిన జగన్ తన సహచరులను జైలుకు పంపించేందుకే ఆయన పాలనలో అవినీతి, దోపిడీలకు ద్వారాలు తెరిచాడని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆరోపించారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో కూటమి నేతల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల, ఎవరైనా ప్రజిస్యామానికి లోబడే పనిచేయాలని,అధికారం ఎవరి సొత్తు కాదని హద్దు మీరితే ప్రజాస్వామ్య పరిరక్షణకులయిన ఓటర్లే తాట తీస్తారని హెచ్చరించారు.ఇందుకుజగన్మోహన్ రెడ్డే చక్కని ఉదహరణగా పేర్కొన్న మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అతను జైలు జీవితం గడిపాడు, అందుకే తన గ్యాంగ్ ను జైలుకు పంపించేందుకు వైకాపా పాలనలో దోపిడీలు దౌర్జన్యాలకు ఊతం ఇచ్చారని,అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా ప్రజాధనం తిన్న వైకాపా నేతలు జైలుకు వెళ్ళవలసిన పరిస్థితులు నెలకొన్నాయి న్నారు.వైకాపా నేతలకు జగన్ అవినీతి బుద్ధి తెలిసిందన్నారు.ప్రస్తుతం రాజకీయాలు అరాచక శక్తులకు అడ్డాగా మారాయని ఆందోళన వెలిబుచ్చిన యనమల ఎక్కువగా నేరచరితులు, రాజకీయాల్లోకి ప్రవేశించి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ఇదే పరిస్థితులు కొనసాగితే ప్రజల్లో విప్లవం వృట్ట కొన్తుంద న్నారు. అందుకనే ప్రజాస్వామ్యంలో ఎన్నికయిన ప్రజాప్రతినిధులు రాజకీయ ప్రతినిధులు పై స్థాయికి ఎదగాలంటే ప్రజలు పట్ల అంకితభావంతో పనిచేయాని అలాంటి వారు పదికాలాల పాటు రాణించగలుగుతారన్నారు.నియోజకవర్గ కూటమి నేతలను ఉద్దేశించి ప్రసంగించిన యనమల ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీ గా వ్యవహరించాలని సూచించారు.

రౌడీయిజం,పేకాట లాంటి జూదం ప్రక్రియలకు పాల్పడితే శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్న యనమల ప్రజలు శాంతియుతంగా స్వచ్ఛాయుత వాతావరణంలో వారి కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నదే తన అభిమతమని,అందుకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దండన తప్పదన్నారు.ఇక నియోజకవర్గ అభివృద్ధి విషయాన్ని ప్రస్తావించిన ఆయన ఎమ్మెల్యే దివ్య 7 నెలల పాలనలో పల్లె పల్లెలో అభివృద్ధి ఛాయలు కనిపించాయని, భవిష్యత్తులో కోట్ల నిధుల వర్షం కురుస్తుందన్నారు..కోనకు సాగర మాల రహదారి మరింత సొగసులద్దు తుందన్నారు

## తేటగుంట క్యాంప్ కార్యాలయానికి నేతల తాకిడి

### రెండో రోజు కూడా యనమలకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్





ప్రజా భూమి తుని

తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని నూతన సంవత్సర సందర్భంగా ఉమ్మడి జిల్లానేతలు మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు.ఇవాళ కూడ కూటమి సీనియర్ నేతలతో తేటగుంట క్యాంప్ కార్యాలయం కిటకిటలాడింది.ఇవాళ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా అమలాపురం నియోజకవర్గ సీనియర్ నేత, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు యనమలనుకలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ చెప్పారు.అలాగే కూటమి నేతలు యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ ను సీఎం చంద్రబాబుకి అందజేసిన అకాడమిక్ డైరెక్టర్లు !



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థలకి సంబంధించిన 2025 వార్షిక మ్యాగజైన్ ప్రతిని బుధవారం సీఎం చంద్రబాబుకు సంస్థ అకాడమిక్ డైరెక్టర్స్ ఎ. కృష్ణ, ఎ.రమాదేవి,సీఎం ఆఫీస్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అందజేసినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు తెలిపారు.ఈ సందర్భంగా జి. వి.రావు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా సీఎం చంద్రబాబును మోడరన్ విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్లు కృష్ణ, రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి మ్యాగజైన్ అంద జేసినట్లు పేర్కొన్నారు .ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ సీఎం చంద్ర బాబు మోడరన్ మ్యాగజైన్ ని ఆసక్తిగా పరిశీలించి స్టూడెంట్స్ సృజనాత్మకతను మెచ్చు కోవడం చాలా సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రతిభావం తులు గా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యా సంస్థల కృషిని సీఎం అభినంధించినట్లు రమాదేవి పేర్కొన్నారు.

# డాక్టర్ సజిత్ కిషన్ కి పలువురు జనసేన నేతలు !శుభాకాంక్షలు



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రాపురం పట్టణంలో గల ప్రాణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ డాక్టర్ గొల్లపల్లి సజిత్ కిషన్ కు నూతన సంవత్సరం పురస్కరించు పలువురు జనసేన నేతలు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాజులూరు మండలం జనసేన అధ్యక్షులు బోండా వెంకన్న , రామచంద్రాపురం పట్టణ జనసేన ఇన్చార్జి గొల్లపల్లి కృష్ణ, పట్టణ జనసేన యువత అధ్యక్షులు మట్ట దుర్గారావు , బొండా వెంకట నరసమ్మ నాయుడు,పలువురు పట్టణ మండలాలకు చెందిన నాయకులు డాక్టర్ సజిత్ కిషన్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపానవారిలో ఉన్నారు. ఆయనను కలవడానికి వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

# జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నుల ఉచిత ఇసుకను సరఫరా చేయటం జరిగింది

**రాష్ట్రంలో 65 శాతం ఉచిత ఇసుకను జిల్లా నుంచి అందించాం.**

**మార్చి మొదటి వారం నాటికి మరో 58 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు**

**పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు సంక్రాంతి నాటికి పూర్తి చేస్తాం.**

**జిల్లాలో 2 లక్షల 52 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి రు. 580 కోట్లు రైతులు అందజేశాం.**

**జిల్లాలో 531 కి.మీ. లక్ష్యానికి గాను ఇప్పటివరకు 187 కి.మీ. గుంతలను పూడ్చాం.**

**జిల్లాలో చేపట్టి అమలు చేస్తున్న ప్రగతి లక్ష్యాలను వివరించిన..**

## జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఉచిత ఇసుకను జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని మరింతగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా డీసెల్ టేషన్, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆ మేరకు సెమిమెకానిక్ విధానం ద్వారా 52.82 లక్షల మెట్రికా టన్నుల లక్ష్యంగా ముందు కెళుతున్నామన్నారు. పబ్లిక్ హియరింగ్ అనంతరం మార్చి మొదటి వారంలో అందుబాటులో కి తేనున్నామన్నారు. రాష్ట్రంలో సరఫరా అయ్యే వాటిలో జిల్లా నుంచి 65 శాతం సరఫరా అవుతోందన్నారు. ఇసుక సరఫరా ఏజెన్సీలు కాల పరిమితి ముగిసిందని, నూతన ఏజెన్సీలు వస్తే మరింత ఇసుక లభ్యత అందుబాటులో ఉంటుందన్నారు.

ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 2 లక్షల 52 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసిరు. రూ.580 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న 146 ఎఫ్.పి షాపులకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ షాపులను రోస్టర్ ప్రకారం,రిజర్వేషన్ ప్రాతిపదికలపై అందజేయడం



జరుగుతుందన్నారు.

రోడ్లు భవనాలు శాఖ ద్వారా ఆర్ అండ్ బి రహదారులకు గుంతలు పూడ్చే ప్రక్రియలో భాగంగా జిల్లాలో 531 కిలోమీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 187 కిలోమీటర్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. మిగిలిన మూడు వారాల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సీసీ రోడ్స్, డ్రైన్స్ కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో ఎన్ టైటిల్మెంట్ రు.88 కోట్లు కు గాను మరింత వేగవంతంగా పనులు పూర్తయ్యేందుకు రు. 142 కోట్ల రూపాయల మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు. పల్లె పండుగ లక్ష్యాలను సంక్రాంతి నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

రు. లక్ష రూపాయలు మాత్రమే డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని విషయానికి గాను, రు. 10 లక్షల రూపాయలతో చేపట్టే డ్రైన్స్ కు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘ గ్రూపులు ఆర్థికంగా శక్తివంతంగా ఉన్నాయన్నారు. జిల్లాలో డయిరీ యూనిట్స్, ఎస్ హెచ్ జి, పౌల్ట్రీ, పీఎంఈజీపి అభివృద్ధి చేయడం ద్వారా ఎస్ హెచ్ జి గ్రూప్స్ మరింత ఆర్థికంగా బలోపేతం చెందుతాయన్నారు.

జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ఇంటింటి సర్వే ప్రారంభించామన్నారు. దీని ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగుపడతాయి అన్నారు.

రీ సర్వేలో భాగంగా జిల్లాలో 272 రెవెన్యూ గ్రామాలకు గాను 190 గ్రామాల్లో ఈ సర్వే పూర్తయిందన్నారు.

రీ సర్వేలో భాగంగా మిగిలిన 72 గ్రామాల్లో మండలంలో ఒక గ్రామాన్ని తీసుకొని ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కింద జిల్లాలో 170 పెన్షన్లు ఆరోగ్య సంబంధిత పెన్షన్లుగా అందించి రాష్ట్రంలో ప్రథమంగా నిలిచామన్నారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్నామన్నారు. అర్బన్ లో రానున్న పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలో 286 చోట్ల రెవిన్యూ సదస్సు షెడ్యూలు వెయ్యడం జరిగిందని, ఇప్పటి వరకు 230 గ్రామాలలో చేపట్టిన సదస్సు లలో 2903 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. వాటిలో 1041 పరిష్కరించునట్లు తెలిపారు. ఆర్ వో ఆర్ 865 , రీ సర్వే 726. పౌర సేవలు 670 , ఇతరములు 269 అభ్యర్థనలు ఉన్నాయన్నారు. 272 రెవెన్యూ గ్రామాలలో ఇప్పటి వరకు 190 రెవిన్యూ గ్రామాల్లో సర్వే పూర్తీ చేశాం.

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ పథకం కింద 666 సీసీ రోడ్డు పనులకు 131 కి మి లకు రూ.65 కోట్ల 63 లక్షల అంచనాతో మంజూరు చేయడం జరిగింది

రూ .33 కోట్ల 17 లక్షల తో 320 పనులు పూర్తి చేశాం. మరో 320 పనులు పురోగతి లో ఉన్నాయి.

జిల్లాలో మినీ గోకులం క్యాటిల్ షెడ్స్ 678 చేపట్టగా వాటికీ రూ.1559 లక్షల 40 వేల తో మంజూరు చేయడం జరిగింది. 234 పనులు పూర్తి కాగా, 429 పనులు పురోగతిలో ఉన్నాయి.

హర్టికల్చర్ 381 రైతులకి చెందిన 652 హెక్టార్ల లో 47,877మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కెనాల్ బండ్ పై 381 పనులు చేపట్టడం, 27507 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలో ఎం ఎస్ ఎం ఎస్ సర్వే జరుగుతుందని, ఇది మేజర్ ఇండస్ట్రీస్ తో టై అప్ అయి ఉంటాయన్నారు. జిల్లాలో కార్పెంటరీ క్లస్టర్ ఏర్పాటు త్వరలో ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.

పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా కలవచర్ల లేఔట్ ప్రారంభమైందని దానికి సంబంధించి అప్రోచ్ రోడ్లు అందుబాటులోకి తెస్తామన్నారు.పోలవరం జీలుగుమిల్లి జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధమయ్యే అన్నారు. అదేవిధంగా కొవ్వూరు పట్టిసీమ గోదావరి బండ్ రహదారి అభివృద్ధికి త్వరలో భూసేకరణ చేపట్టే దిశగా చర్య చేపట్టనున్నామన్నారు. బొబ్బిలంక ధవళేశ్వరం హేమగిరి రహదారికి అంచనాలు రూపొందించడం జరిగిందని ఇందుకు పార్లమెంట్ సభ్యులు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని సుమారురు. 120 కోట్లు అవసరం కానున్నాయన్నారు. ఇప్పటికే ఏడిపి పిఆర్ రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. స్మశాన వాటికకు అవసరమైన పనులను ఎన్ఆర్ఈజీఎస్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో, టాయిలెట్స్, ఆర్ఓ ల్యాండ్స్ న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలలో వసతి గృహాలు ఖాళీ స్థలాల్లో న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేస్తున్న మన్నారు.

# ఏడు నెలల కూటమి పాలన అట్టర్ ఫ్లాప్

**- ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తి వైఫల్యం**

**- గాలిలో దీపంలా మారిన మహిళా భద్రత**

**- సూపర్ సిక్స్ మోసాలపై బహిరంగ చర్చకు సిద్ధం**

**వైయస్ఆర్ సిపి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజం**

**విశాఖపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడిన వైయస్ఆర్ సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి**

ప్రజాభూమి,విశాఖపట్నం

కూటమి ప్రభుత్వ ఏడు నెలల పాలన అట్టర్ ఫ్లాప్ అని వైయస్ఆర్ సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శించారు. విశాఖపట్నంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా మహిళల భద్రత గాలిలో దీపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఇంకా ఆమె ఎమన్నారంటే...

**- గత ఏడాది వెన్నుపోటు నామ సంవత్సరం**

ఎపిలోని ప్రజలు కొత్త సంవత్సరంలో కొత్త ఆశలకు బదులు బాబు మోసాలకు గురవుతున్నారు. ఏడు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యంగా మహిళలను నమ్మించి నట్టేట ముంచారు. చంద్రబాబు ఈ రాష్ట్రంలో ఏ వర్గాన్ని మోసం చేయకుండా వదలలేదు. ప్రతి తెలుగు సంవత్సరానికి సంప్రదాయకగా ఒక పేరు పెడతారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దీనిని వెన్నుపోటు నామ సంవత్సరం అని ప్రజలు భావిస్తున్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు హామీల వరద, అధికారం వచ్చిన తరువాత ప్రజలకు బురద చూపిస్తున్నారు. ఆకాశాన్ని, భూమిని కలిపేస్తామనే రీతిలో హామీలు ఇచ్చి, ప్రజల ఆశలను పాతాళంలోకి తొక్కేశారు. చంద్రబాబు విజనరీ గా పాలన ఇస్తామని చెప్పారు. కానీ ఇచ్చిన హామీలు మరిచిపోయే గజనీ పాలనను ప్రజలకు చవిచూపిస్తున్నారు.

– బాబు ఈ ఏడు నెలల పాలన... ప్రజలను ఏడిపించే పాలన

ప్రజలకు పథకాలు ఇస్తామని కూటమి పార్టీల హామీలు కోటలు దాటాయి... కానీ వాటి అమలు మాత్రం గడప దాటడం లేదు. బాబు ష్యూరిటీ – పథకాలు గ్యారెంటీ అన్నారు. కానీ నేడు ఆయన మాటలకు ఎటువంటి వారెంటీ లేదని అర్థమవుతోంది. ప్రతి వర్గానికి కూడా చంద్రబాబు సీఎంగా చేసిన మోసంకు ఈ ఏడు నెలల పాలన ఏడిపించే పాలనగా ఉందని ప్రజలు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో పవన్, చంద్రబాబు, కూటమి నేతలు ఎన్నెన్నో హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్ కాస్తా... సూపర్ షాక్ గా మారిపోయింది. మహాశక్తి పథకం... మహామోసంగా, తల్లికి వందనం కాస్తా పిల్లల పాలిట శాపంగా, యువగళం కాస్తా హామీలకు మంగళంగా మారిపోయింది. ఉచిత బస్సు కాస్తా ఉత్తుత్తి బస్సుగా మారిపోయింది.

**– నారా వారి నరక పాలనలో ప్రజలు విలవిల**

ఎన్నికల సమయంలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. ఈ రోజు చూస్తే ఏడు నెలల్లో నారావారి నరకమైన పాలనను చూపించారు. చంద్రబాబు ఏడిఆర్ రిపోర్ట్ లో రిచెస్ట్ సీఎంగా గుర్తింపు పొందారు. కానీ ఆయన పాలన మాత్రం చాలా వరెస్ట్ గా గుర్తింపు పొందింది. ప్రజలకు ఇచ్చిన హామీలను చక్కాగా అమలు చేశాం, మా పాలన సూపర్ సక్సెస్ అని చంద్రబాబు చాటింపు వేస్తున్నాడు. పెన్షన్లు చాలా అద్భుతంగా అమలు చేశాం. ఇలా రూ.నాలుగు వేలు ఇచ్చి అమలు చేసినవారు ఎవరైనా ఉన్నారా అని సవాల్ చేశాడు. మీ సూపర్ సిక్స్ హామీల అమలు పై, మీ మోసాలపై బహిరంగ చర్చకు సిద్ధం. అసలు పెన్షన్ల పెంపుదల



సూపర్ సిక్స్ హామీలోనే లేదు. గత మేనిఫెస్టోను టిడిపి వెబ్ సైట్ నుంచి తీసేస్తే... ఇప్పుడు మేనిఫెస్టోను ఆయన తన మెమరీ నుంచే తీసేశాడు. సూపర్ సిక్స్ లో ఏమున్నాయో కూడా తెలుసు కోకుండా ఇటువంటి సవాళ్ళు విసురుతుండటం సిగ్గుచేటు. చంద్రబాబు హామీలు ఇవ్వడంలో హిట్టయ్యారు. వాటిని అమలు చేయడంలో సూపర్ ఫ్లాప్ అయ్యారు.

**- సూపర్ సిక్స్ లోని హామీలపైనే చంద్రబాబుకు అవగాహన లేదు**

మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. ఏ ఒక్క మహిళకైనా తల్లికి వందనం, ఫ్రీబస్సు ఇచ్చారా? చదువుకునే బిడ్డకు అయినా ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చారా? ఒకవైపు చంద్రబాబు, మరోవైపు పవన్, అన్ని చోట్లా కూటమి అభ్యర్థులు హామీలు కోటలు దాటాయి. సైకిల్ కు ఓటేస్తే, ఫ్రీబస్సు అని, గ్లాస్ కు ఓటేస్తే ఏ క్లాస్ ఉద్యోగాలు అని, పువ్వుకు ఓటేస్తే పువ్వులో పెట్టి మహిళలకు నెలకు రూ.1500 ప్రతినెలా ఇస్తామని ఊదరగొట్టారు. ఎవరికి ఈ పథకాలు అందాయి? పెద్ద ఎత్తున ప్రచారంతో ఊదరగొట్టారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖం చాటేశారు. రామానాయుడు వంటి వారు మాట్లాడితే ప్రచారానికి వెళ్ళి 'నీకు పదిహేను వేలు... నీరు పద్దెనిమిది వేలు.. రైతులతో నీకు ఇరవై వేలు' అంటూ మభ్యపెట్టారు. ఈ రోజు అధికారంలోకి వచ్చిన తరువాత నిట్టనిలువుగా మోసం చేశారు. ఎపిలో మహిళా వ్యతిరేక ప్రభుత్వం ఉంది. ఒక సంక్షేమం, సంతోషం, రక్షణ లేని పరిస్థితి నెలకొంది. చంద్రబాబు, లోకేష్ లు ట్వీట్ చేస్తూ నారా దేవాన్ష్ చెస్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదు చేశారని చెప్పారు. కానీ ఏడు నెలల్లో అబద్దాల్లో వారు వరల్డ్ రికార్డ్ సాధించారు. ఉచిత బస్సు అన్నారు. ఎన్నికల సమయంలో ఈ పథకంపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. తిరుపతి, కాణిపాకం, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం ఇలా ప్రతి పుణ్యక్షేత్రాలు మహిళలను ఉచితంగా తిప్పేస్తారు. జూన్ నాలుగో తేదీ నుంచే అమలు చేస్తామన్నారు. ఏడు నెలలు అయిపోయింది. ఎక్కడా అమలు లేదు. వినాయకచవితి, దసరా, దీపావళి, క్రిస్మస్ పండుగలు అయిపోయాయి. ఫ్రీబస్సు లేదు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న తెలంగాణా, కర్ణాటకల్లో వారు అధికారంలోకి వచ్చిన పదిరోజుల్లో ఈ పథకాన్ని అమలు చేశారు. కానీ మీరేం చేస్తున్నారు?

**- మహాశక్తి పథకంపై పచ్చి అబద్ధాలు**

మహాశక్తి పథకం కింద 19-59 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున వారి ఖాతాల్లో వేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఈ పథకం కింద 1.80 కోట్ల మంది అర్హులు వున్నారు. ఇందుకు గానూ నెలకు 2,800 కోట్లు అవసరం అవుతుంది. ఈ పథకంపై కౌన్సిల్ లో మేం ప్రశ్నిస్తే... రాష్ట్ర హోంమంత్రి మాట్లాడుతూ ఈ పథకం పై అడ్డగోలుగా అబద్దం చెప్పారు. నిధులు కేటాయించామని అన్నారు. ఎవరి ఖాతాలో ఈ పథకం కింద డబ్బులు జమ చేశారో స్పష్టం చేయాలి.

**- తల్లికి వందనం కాదు.. తల్లులను వంచిస్తున్నారు.**

వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో డ్రాప్ అవుట్స్ ను తగ్గించాలనే ఒక మంచి ఉద్దేశంతో స్కూల్ కు వెళ్ళే పిల్లల తల్లులకు ప్రతిఏటా రూ.15000 అమ్మ ఒడి కింద వారి ఖాతాలకు జమ చేశారు. దానిని చూసి కాపీ కొట్టి తల్లికి వందనంను కూటమి పార్టీలు ప్రకటించాయి. స్కూల్స్ జూన్ లో ప్రారంభమయ్యాయి. ఇప్పటికే జనవరి నెల వచ్చేసింది. ఎప్పుడు దీనిని తల్లులకు ఇస్తారు? ఆనాడు వైయస్ జగన్ ప్రతిఏటా రూ.44 లక్షల మంది తల్లుల ఖాతాలకు అయిదేళ్ళలో రూ. 25,000 కోట్లు జమ చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు మాట్లాడుతూ స్కూల్ కు వెళ్ళే ప్రతి బిడ్డకు తల్లికి వందనం రూ.15వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 80 లక్షలమంది విద్యార్థులు వున్నారు. వారి తల్లుల ఖాతాలకు ఈ సొమ్మును జమ చేశారో లేదో చెప్పాలి. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం గురించి కనీసం మాట్లాడటం లేదు. పైగా దీనిని అమలు చేసేశాము అంటూ అబద్దాలు చెబుతున్నారు.

**- నిరుద్యోగ భృతి...ఒక మిధ్య**

కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే మూడు వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించింది. జగన్ గారు డిఎస్సీ ప్రకటించి, టీచర్ పోస్ట్ లను భర్తీ చేయాలని భావిస్తే, దానిని రద్దు చేశారు. 16వేల మందికి డీఎస్సీ అంటూ, నవంబర్ 5వ తేదీన నోటిఫికేషన్ అని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు జనవరి వచ్చింది, డీఎస్సీ నోటిఫికేషన్ ఏదీ? మీరు చెప్పిన 20 లక్షల ఉద్యోగాల్లో ఏడాదికి నాలుగు లక్షల చొప్పున అయినా భర్తీ చేయాల్సి ఉంది. ఈ ఉద్యోగాలు ఏమయ్యాయి? వాటిని ఇవ్వలేకపోతే నిరుద్యోగభృతిని ఎందుకు ఇవ్వడం లేదు? జగన్ గారు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే 1.25 లక్షల గ్రామ, వార్డు సచివాలయాల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారు. అలాగే 2.60 లక్షల మంది వాలంటీర్లకు నెలకు రూ.5వేలు గౌరవవేతనం ఇచ్చేవారు. కానీ ఎన్నికల ముందు చంద్రబాబు వాలంటీర్లకు ఇచ్చే గౌరవవేతనంను రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. తీరా అధికారంలో వచ్చిన తరువాత వారికి ఉన్న ఆ కాస్త ఉపాధిని కూడా దూరం చేశారు. నేటి మంత్రి రామానాయుడు ఆనాడు వాలంటీర్ల వద్దకు వెళ్లి మీకు జీతం పదివేలు చేస్తాం, మీకు జీతం పెంచిన వెంటనే జున్ను పట్టుకుని నా వద్దకు వచ్చి థ్యాంక్స్ చెప్పాలని కోరారు. రామానాయుడు గారిని సూటిగా అడుగుతున్నాము ఈ జున్ను పట్టుకుని వాలంటీర్లు సిద్దంగా ఉన్నారు... వారి ఉద్యోగాలు తీసేసినందుకు మీకు జున్ను ఇవ్వమంటారా అని ప్రశ్నిస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులను నిలువునా ముంచేసింది. వారికి డీఏ, ఐఆర్, పీఆర్సీ కమిషన్ ఇచ్చే ప్రయత్నం చేయడం లేదు. జగన్ గారు అధికారంలో ఉన్నప్పుడు 27 శాతం ఐఆర్ ఇచ్చారు. మరి కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఏం చేసింది? వారి పరిస్థితి దారుణంగా ఉంది. టిడిపి నాయకులు ఉద్యోగులపై దాడులు చేస్తున్నారు.

**- మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల హామీ ఉత్తి గ్యాస్**

అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచితంగా మూడు గ్యాసె సిలండర్లు ఇస్తామని ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. కౌన్సిల్ లో దీనిపై ప్రశ్నించిన సందర్భంలో మంత్రి నాదెండ్ల మనోహర్ దీనిపై వివరణ ఇచ్చారు. కేవలం రూ.895 కోట్లు మాత్రమే ఈ బడ్జెట్ లో కేటాయించారు. అంటే ఒక్క సిలెండర్ కు మాత్రమే, అదికూడా అరకొర లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వాలనేదే వీళ్ళ ఉద్దేశం. రాష్ట్రంలో గ్యాస్ సిలెండర్లు ఉన్న కుటుంబాలు 1.55 కోట్లు ఉండగా, దానిలో తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాలు 1.48 కోట్లు. ఒక్క సిలెండర్ అయినా ఈ కుటుంబాలకు ఇవ్వాలన్నా కూడా ఈ రూ.895 కోట్లు సరిపోవు. మీ లెక్కల్లోనే మీ చిత్తశుద్ది ఏమిటో కనిపిస్తోంది.

**రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో మద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నాయి. వీధికి ఒక బెల్ట్ షాప్ నడుస్తున్నాయి. కూటమి పార్టీలకు చెందిన నాయకులకు చెందిన మద్యం దుకాణాలకు అనుబంధంగా పెద్ద సంఖ్యలో బెల్ట్ షాప్ లను నడిపిస్తున్నారు. చివరికి హోంమంత్రి సొంత నియోజకవర్గంలో బెల్ట్ షాప్ ల నిర్వహణకు వేలం నిర్వహించారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరో వైపు ప్రభుత్వం బెల్ట్ షాప్ నిర్వహిస్తే గరిష్టంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తామని ప్రకటించింది. కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం. ఎంతమంది పైన ఈ రకంగా జరిమానాలు విధించారు? ఎన్ని బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకున్నారు? జగన్ గారి హయాంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ఈ ఏడు నెలల్లో మద్యం షాప్ లను సర్వాంగ సుందరంగా వాటి రూపురేఖలను తీర్చిదిద్దారు. జగన్ గారి హయాంలో ఈ రాష్ట్రం విద్యాంధ్రప్రదేశ్ గా గుర్తింపు పొందితే... నేడు కూటమి ప్రభుత్వంలో మద్యాంధ్రప్రదేశ్ గా మారింది. కొత్త మద్యం విధానం వచ్చిన ఈ 77 రోజుల్లో రూ.66,000 కోట్ల మధ్యాన్ని తాగించారు. ఈ మద్యం తాగి మహిళలపై దాడులు, అఘాయిత్యాలు జరగుతున్నాయని మహిళలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో 28.40 లక్షల కేసుల బీర్లు, 87.82 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరిగాయి. మద్యం ఏరులై పారుతోంది.

# 5 న హాకీ బాలుర జూనియర్, సబ్ జూనియర్ ఎంపికలు

## క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి హాకీ కడప జిల్లా సెక్రటరీ శేఖర్

ప్రజాభూమి, పులివెందుల

వైఎస్ఆర్ కడప జిల్లా బాలుర జూనియర్, సబ్ జూనియర్ హాకీ జట్ల ఎంపికలు ఈ నెల 5 వ తేదిన పులివెందులలోని వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ నందు ఉదయం 9 గంటల నుండి జరుగునున్నట్లు హాకీ కడప జిల్లా సెక్రటరీ శేఖర్ తెలిపారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో ఎంపికైన సబ్ జూనియర్ బాలుర జట్టు ఈ నెల జనవరి 17 వ తేది నుండి 19 వ తేది వరకు హాకీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యములో మదనపల్లిలో జరగే 14వ రాష్ట్ర స్థాయి బాలుర సబ్ జూనియర్ చాంపియన్షిప్ నందు పాల్గొంటారు అని అన్నారు. ఈ ఎంపిక హాజరు అయ్యే క్రీడాకారులు కచ్చితంగా 01-01-2009 వ తేది తరువాత జన్మించినవారై ఉండవలెనన్నారు. అదేవిధంగా జూనియర్ విభాగములో ఎంపికైన బాలుర జట్టు ఈ నెల 2వ వారములో కాకినాడలో జరగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర చాంపియన్షిప్ నందు పాల్గొంటారు అని ఇందులో పాల్గొనే క్రీడాకారులు కచ్చితంగా 01-01-2006 వ తేది తరువాత జన్మించినవారై ఉండవలెనన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే జూనియర్ మరియు సబ్ జూనియర్ క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టిఫికేట్ లను తీసుకొని ఈ నెల 5 వ తేది ఉదయం 9:00 కి పులివెందుల పట్టణంలోని స్పోర్ట్స్ అకాడమీ నందు పులివెందుల హాకీ కోచ్ రవి కి రిపోర్ట్ చేయాలనీ ఆయన తెలిపారు. కావున క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఆయన కోరారు.

# భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)




రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఈశ్వరయ్య తెలిపారు. గురువారం మండలంలోని రామనూతల పల్లెలోని పాఠశాలలో తహశీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో నిర్వహించిన భూ సర్వేలో భూమి తక్కువగా ఉందని మరల సర్వే చేయించాలనే రైతులు తహశీల్దార్ ను కోరారు అలాగే సర్వే అయినా కూడా తమకు పాస్ బుక్కులు ఇంకా రాకపోవడం వల్లన క్రాప్ లోన్ తీసుకోవాలంటే బ్యాంకు అధికారులు పాస్బుక్ అడుగుతున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో అందజేసిన పాసుబుక్కులలో తప్పులు ఉన్నాయని సవరించాలని కొందరు రైతులు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి రైతు సమస్యలను తెలుసుకొని పరిష్కరింప చేస్తామని ఆయన రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, డిప్యూటీ తహశీసిల్దార్ రమణారెడ్డి, ఇంచార్జ్ ఆర్ ఐ గంగాధర్ యాదవ్, మండల సర్వేయర్ పార్వతి, గ్రామ సర్వేయర్ సునీల్, వీఆర్ఏ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట వరం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి

## - రైతులకు పెట్టుబడి సాయం పెంపుపై హర్షం
## - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం క్రింద అందించే మొత్తం 6000 నుండి 10000 వరకు పెంచడం హర్షనీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లిలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఎలాంటి అవినీతి జరగకుండా నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతోందని చెప్పరు. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు, అలాగే పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయాయించడం జరిగిందని అన్నారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ రైతు సంక్షేమమే ధ్యేయం పని చేస్తూ 2025 లో రైతులకు కానుక గా ఇవ్వనున్నారని తెలిపారు.

# డిఐజి నీ మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

## రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారిని గురువారం ఆయన కార్యాలయంలో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో శాంతిభద్రతలు అదుపులో ఉంచడానికి చాలా కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ . గత వైసిపి ప్రభుత్వం లో మహిళలు, దళితులు, మైనారిటీలు పూర్తిగా రక్షణ కోల్పోయారని, వారి పురోగతి కోసం కృషి చేయాలని కోరారు.

# ప్రొద్దుటూరుకు ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయించాలి - ఎంపీజే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలో ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయించాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ లు కోరారు. గురువారం కామనూరు గ్రామం రాధ నగర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో మూమెంట్ పర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో వారు పట్టణ ఎంపీజే నాయకులతో కలిసి ఈ విషయమై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంతో పాటు జమ్మలమడుగు, కమలాపురం, మైదుకూరు ప్రాంతాల నుండి ఇంటర్మీడియట్ ఉర్దూ అయిపోయిన తర్వాత ఉర్దూ డిగ్రీ ఉన్నత చదువులకు ఉర్దూ కాలేజీ లేనందున చాలా మంది దూర ప్రాంతాలకు వెళ్ల లేక మధ్య లోనే మానేస్తున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని వెంటనే ఉర్దూ కాలేజీ ఏర్పాటు కు కృషి చేయాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫీ, సభ్యులు ముక్తియార్, బిపరి షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై మౌనం సరికాదు-క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్టీయు నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం తగదని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు లు పేర్కొన్నారు. గురువారం కలసపాడులో నిర్వహించిన ఎస్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి,శేఖర్ బాబులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తయినప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.సంవత్సరకాలంగా,నెలలుగా పెండింగులో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు,హాఫ్ పేలీవ్ ఎన్ క్యాష్ మెంట్,జడ్పీపిఎఫ్ మరియు ఎపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్లు,పీఆర్సీ,డిఎ బకాయిలు చెల్లించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారనీ.ప్రతి నెలా జీతాలనుండి మినహాయించి పొదుపు చేసుకున్న వాటిని కూడా చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమన్నారు.పీఆర్సీ గడువు ముగిసి ఒకటిన్నర సంవత్సర కాలమైనా కమిటీపై కాని,మధ్యంతరభృతిపై కాని దృష్టిసారించకపోవడం సాంప్రదాయాలను తుంగలో తొక్కడమేనన్నారు. రెండవ తేదీ జరిగిన మంత్రివర్గ సమావేశంలో మధ్యంతర భృతి,డిఎలపై ప్రకటన చేస్తారని ఉద్యోగులంతా ఎంతో ఆశగా ఎదురు చూసినప్పటికీ, ఎలాంటి చర్చగాని,నిర్ణయాలుగానీ తీసుకోకపోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని పెండింగ్ బకాయిలు చెల్లించడం తో పాటు,డిఎ ఐఆర్ లను వెంటనే ప్రకటించాలన్నారు. అలాకాక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇదే ధోరణిని అనుసరిస్తే మాత్రం తగిన ఉద్యమ కార్యాచరణ చేపట్టక తప్పదన్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంఇవోలు పి.ఎమ్.ప్రేమసాగర్, ఎస్.మస్తాన్ వలి, మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మెర్సీ మాలిని, కమాల్,రెడ్డిజ్యోతి, ఎస్టీయు నాయకులు శివారెడ్డి, బాలరాజు నాయక్,విజయభాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, రవిక్రీస్తుధారి, విన్సెంట్ రాజు, వీరనారాయణరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, వీరారెడ్డి,మస్తాన్ ,గురుప్రసాద్ ,రామచంద్రారెడ్డి, శోభారాణి, నిర్మలమ్మ, జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణం కోసం శ్రీపతి చిన్నబాలుడు విరాళం

## ప్రజాసేవ ధ్యేయంగా స్నేహిత అమృతహస్తం

ప్రజాభూమి, పులివెందుల



ప్రజాసేవ ధ్యేయంగా స్నేహిత అమృతహస్తం పనిచేస్తుందని శ్రీపతి చక్రవర్తి అన్నారు పట్టణం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీపతి చిన్న బాలుడు 10,116 విరాళం మొత్తాన్ని శిల్పారామంలో ఆయన కుమారుడు చక్రవర్తి, శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ల చేతుల మీదుగా విరాళం మొత్తాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకి అందజేశారు.ఈ సందర్భంగా చక్రవర్తిమాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కొరకై నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం సేవలు వెల కట్టలేనివి అని వారి సేవలు విస్తృత కోసం భవనం అవసరం తప్పనిసరి కావున మా వంతు బాధ్యతగా ఈ విరాళం అందజేశామని, భవిష్యత్ లో మరింత సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టినరోజులు, వేడుకలు, జ్ఞాపకార్థాలు ఇలా సందర్భం ఏదైనా, విరాళం ఎంతైనా భవన నిర్మాణం లో భాగస్వాములు అవ్వవచ్చు అని, 20 వేల రూపాయలు లేదా ఆపై విరాళం అందజేసిన వారి పేర్లు శాశ్వత శిలా ఫలకాల పై ముద్రించబడును అని, కావున ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా సమాజ శ్రేయస్సు కొరకు తమవంతు విరాళం అందజేయడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన చిన్న బాలుడు కుటుంబానికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు రామాంజనేయులు,శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా,సేవాసమితి సభ్యులు బండారు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మేధోశక్తి కొరకు పుస్తకాలు పంపిణీ

## ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీవిద్య

ప్రజా భూమి ఒంటిమిట్ట:




మండలంలోని మాధవరం-1 పంచాయతీ బంగారుపేట అంగన్వాడి కేంద్రంలో భాకరాపేట సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు గురువారం ప్రీస్కూల్ విద్యార్థులకు అందించే పి పి -1 పి పి -2 పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీవిద్య మాట్లాడుతూ..కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లల్లో మేధాశక్తి సృజనాత్మకత పెంపుదల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుస్తకాలను పంపిణీ చేశామన్నారు.అంగన్వాడి కేంద్రంలో ప్రతినెలా 5వ తేదీన ఈసీసీఈ రోజు నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు పి పి-1,పి పి-2 పుస్తకాలపై అవగాహన కల్పిస్తామన్నారు.ప్రీస్కూల్ పిల్లల నమోదుకు పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రింగ్... ట్రింగ్... హలో... స్మార్ట్ గా మారిన ఫోన్ ..టచ్ తోనే మనిషి జీవితం

## బంధం, బంధుత్వం మటుమాయం
## ఆట పాట కనుమరుగు
## అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే





ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

ట్రింగ్... ట్రింగ్... హలో... అంటూ టచ్ లోనే మనిషి జీవితం పడిపోయింది. బంధం, బంధుత్వం మటుమాయమైపోయింది. ఆట పాట కనుమరుగై, అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే అయింది. వివరాల్లోకెళితే...

హలో... హలో.. గురూ.. అన్న పలకరింపుతో మనిషి దరి చేరిన ఫోన్ రోజు రోజుకు అభివృద్ధి చెంది స్మార్ట్ ఫోన్ గా మారితే. టచ్ తోనే జీవితం అది లేనిదే ముందుకు సాగలేనేమో అనేవిధంగా మనిషి పిచ్చోడై చివరికి స్మార్ట్ ఫోన్కు బానిసగా మారిపోయాడు. స్మార్ట్ ఫోన్ మనిషి దినచర్యలో ముఖ్యభూమిక పోషిస్తోంది. ఇది మాటామంతితో ఆగక పోస్ట్ కార్డులను తినేసింది. గడియారాన్ని తినేసింది. టార్చ్ లైటును తినేసింది. పుస్తకాలను తినేసింది. టేప్ రికార్డరును తినేసింది. క్యాలిక్యులేటరును తినేసింది. బంధాలను తినేసింది. బంధుత్వాలను తినేసింది. ఇరుగుపొరుగుతో దోస్తీ తినేసింది. మనిషి మెమోరీని తినేసింది. రేడియోను మింగేసింది. కెమెరాను మాయం చేసింది. థియేటర్ లేదు. నాటకం లేదు. టీ వీ లేదు. ఆట లేదు. పాట లేదు. ఆఖరికి ఇదే బ్యాంకు. ఇదే హొటల్. ఇదే కిరాణా షాపు, ఇదే డాక్టర్. ఇదే జ్యోతిష్కుడు. అసలు మార్కెట్ అంటేనే ఇది. అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే అన్న చందంగా మనిషి జీవితాన్ని మార్చేసింది. . ఈ స్మార్ట్ ఫోన్ మనిషి జీవితాన్నే కాకుండా నేడు మొత్తం ప్రపంచాన్నే శాసిస్తోంది.

### స్మార్ట్ గా మారిన ఫోన్

ఒకప్పుడు బంధు మిత్రులతో కలిసి మాట్లాడాలంటే తాము వీలు కల్పించుకొని వారు వున్న ప్రదేశాలకు వెళ్ళి వారి బాగోగులు, కష్టసుఖాలు తెలుసుకొని రెండు మూడు రోజులు అక్కడే వుండి కలిసిమెలిసి సంతోషంగా గడిపి వచ్చేవారు. బంధుమిత్రులు కూడా అలానే తమ ఇంటికి వచ్చి ఒకరికొకరుప్రేమ ఆప్యాయతలను పంచుకొని కాలం వెళ్లబుచ్చేవారు. పనులు ఎక్కువై పోలేని పరిస్థితి వస్తే పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరము వ్రాసి పంపి వారివారి బాగోగులు తెలుసుకునేవారు. కాలక్రమేణా మానవ మేధా సంపత్తితో ఫోన్ అందుబాటులోకి వచ్చింది. గ్రామాలలోని మోతుబరులు తమతమ ఇళ్లలో ఫోన్ ఏర్పాటుచేసుకొని వారి బంధుమిత్రుల బాగోగులను ఫోన్ ద్వారా తెలుసుకునేవారు. అభివృద్ధిలో భాగంగా రానురాను గ్రామాలలోని రైతులు అక్కడక్కడా ఫోన్లు ఏర్పాటు చేసుకొని తమ బంధుగణం బాగోగులతో పాటు తమ ఇరుగుపొరుగు వారి బాగోగులు కూడా తెలుసుకొని సమాచారం తెలియజేసేవారు. గ్రామాలలో ఫోన్లు ఏర్పాటు చేయడంతో ఉత్తర ప్రత్యుత్తరాలు ఆగిపోయాయి. రానురాను పోస్ట్ కార్డు మాయమైంది. పోస్ట్ కార్డు స్థానంలో ఫోను చేతికి వచ్చింది. దేశ విదేశాలలో ఉంటున్న వారికోసం మండల తాలూకా కేంద్రాలలో అక్కడక్కడా ఎస్టీడీ బూతులు ఏర్పాటయ్యాయి. దీనిని వ్యాపారం చేసుకుని కొందరు జీవించేవారు. కాలం మారింది. సాధారణ ఫోన్ నుండి మనిషి చేతిలోకి టచ్ ఫోన్ వచ్చింది. ఎక్కడ ఉన్నా కేవలం వినడమే కాకుండా తమ వారిని వీడియోలో 'చూస్తూ మాట్లాడుకోవడం తమవారిని దగ్గరగా చూసినట్లు భావవ్యక్తీకరణలు కనబరచుకోవడం వచ్చింది. టచ్ ఫోన్లు రావడంతో కాలక్రమేణా ఎస్టీడీ బూతులు మటు మాయమయ్యాయి. నిద్రలేచింది మొదలు టచ్ ఫోన్ ద్వారా శుభోదయం, శుభమధ్యాహ్నం శుభసాయంత్రం శుభరాత్రి అంటూ ఫోటోలకు మెసేజ్ కలిపి పంపుకొని ఒకరికొకరు టచ్ లోకి రావడం దినచర్యగా మారింది. అవసరం వున్నప్పుడు ఫోన్ చేసి మాట్లాడుకుంటూ తమ హావాభావాలు పంచుకుంటూ కాలక్షేపం చేయడం పరిపాటు అయింది. అంతేకాదు మార్కెట్ లోని కిరాణా షాప్ నుండి నెలసరి దినుసులు తెచ్చుకోవాలన్నా.. హొటల్ ఫుడ్ ఆర్డర్ చేయాలన్నా.. బ్యాంకు లావాదేవీలు కొనసాగించాలన్నా.. జ్యోతిష్యం, వైద్య సలహాలు తీసుకోవాలన్నా అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే.. ఇంట కూర్చొని కాలు కదపకుండా అన్ని వ్యవహారాలు ఫోన్ ద్వారానే సంసారం సాగిస్తున్నవారు ఎక్కువై పోయారు.

### పెడదారిపడుతున్న యువత

స్మార్ట్ ఫోన్ పెద్దవారికి తోటి వారి బాగోగులు, ఇంటి అవసరాలు, ఆఫీస్ పనులకు, పిల్లలకు ఆటవిడుపు వైసనంగా ఉపయోగపడితే. నేటి యువత దీనిని చెడు వ్యసనాలకు ఉపయోగిస్తూ పెడదారి పడుతున్నారు. నేటి యువత స్మార్ట్ ఫోన్లో అశ్లీల చిత్రాలను డౌన్లోడ్ చేసుకొని వికృతంగా చూస్తూ ఆడపిల్లల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ దుచ్చర్యలకు పాల్పడుతున్నారు. అసలు కొందరు యువతకు స్మార్ట్ ఫోన్ ఒ ఫోన్ ఒక సెక్స్ రాకెట్ లాగా ఉపయోగపడుతోంది. అంతేకాదు లవ్ ముసుగులో ఆడపిల్లలకు అసభ్యకర మెసేజ్ లు పంపుతూ వారిని వేదించడం వంటి చర్యలకు పాలడుతున్నారు. కాదుక దదని ఆడపిల్లలు అడ్డం తిరిగితే యాసిడ్ తో దాడి చేయడం. అదీ కాదంటే కత్తితో పొదవడం లాంటి దుర్మార్గపు చర్యలకు ఒడిగడుతున్నారు. వీరి ప్రవర్తన మారకుంటే ఆడపిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది.

### బంధం, బంధుత్వం మటుమాయం

ఈ టచ్ ఫోన్ వాడుకలోకి రావడంతో బంధాలు బంధుత్వాలు మటుమాయమయ్యాయి. అమ్మానాన్న అవ్వాతాత భార్యాభర్త తల్లీబిడ్డ ఆక్కాతమ్ముడు, అన్నాచెల్లీ, అన్నాతమ్ముడు అక్కాచెల్లెలు మధ్య ప్రేమానురాగాలు దూరమయ్యాయి, తల్లికి బిడ్డా లేదు. బిడ్డకు తల్లీ లేదు. దారి వారిదే. పుట్టినబిడ్డ సైతం ఫోన్ చూపించి బొమ్మల వీ డియోలు చూపితే అలాగే ఫోన్ వైపు చూస్తూ ఏడుపు మా నుతుంది. కాస్త ఉగొచ్చిన బిడ్డకు ముద్ద తినిపించాలంటే ఫోన్ చేతికిస్తే చాలు రంగుల బొమ్మలు చూస్తూ మొత్తం తినేస్తుంది. అమ్మ పని సులువైపోతుంది. ఇంట్లో నలుగురుంటే ఒకరు సోఫాపై ఒకరు కుర్చీలో ఒకరు డబుల్ కాట్ మంచముపై, ఒకరు వరండాలో ఫోన్ చేతబట్టి వారికి నచ్చినవి చూసుకుంటూ ఒక రికొకరికి సంబంధం లేకుండా కాలం గడిపేస్తారు. టచ్ ఫోన్ పు ణ్యమాయని గ్రామీణ ప్రాంతాలలో అలనాడు సరదాగా ఆట విడుపు కోసం ఆడే కబాడీ గోళీలాట కోతికొమ్మచ్చి దాగు డు మూతలు బిళ్ళంగోడి కుండా రెండు మేకపులి, కుంటి ఆట డికోరీ తదితర ఆటలు పిల్లలకు పూర్తిగా దూరమైపోయాయి. బడిను ంచి ఇంటికి వచ్చి ఫోన్ లో మునిగిపోయి ఆటలకు దూరమై సరైన వ్యాయాయములేక ఊబకాయం బద్దకస్తులుగా మారి అనా రోగ్యంతో బాధపడుతున్న పిల్లలు ఎందరో. ఫోన్ ఎక్కువగా చూడడం వల్ల కంటిచూపు మందగించడంతో పాటు నరాల బలహీనత తలనొప్పి ఎక్కువగా రావడం జరుగుతుందని.. పిల్లలుగానీ పెద్దలుగానీ ఫోన్ ఎంత తక్కువగా వాడితే అంత మంచిదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

ప్రజాభూమి



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - అదనపు జిల్లా వైద్యాధికారి మంజువాణి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అదనపు జిల్లా వైద్యాధికారి మంజు వాణి సూచిం చారు. గురు వారం మండల పరిధిలోని బేవినహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రతి విభాగాన్ని పరిశీలించి అందుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా ప్రభుత్వం ఆరోగ్య శాఖ పరంగా అమలు చేస్తున్న పథకాలు, వాటి అమలు, రికార్డులు, లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో ఆసుపత్రి లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ఎంతో నమ్మకంతో ప్రజలు వైద్య చికిత్స నిమిత్తం వస్తుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్యపరంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు షీఫా సుల్తానా, జయంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో స్మశానం కోసం వినతులు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండల పరిధిలోని గాండ్లవారిపల్లెలో గురువారం తహసిల్దార్ నారాయణస్వామి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సూర్యనారాయణ టిడిపి నాయకులు బాలరాజు జంపు నారాయణస్వామి హిందూ స్మశాన వాటిక కోసం వినతులు అందజేశారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై పలువురు వినతులు అందజేశారు. ఎక్కువగా భూముల కొలతలపై రైతులు దరఖాస్తులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం తహసిల్దారు నారాయణస్వామి, మండల సర్వేయర్ శివకుమార్ తోకలసి స్మశానం కోసం ప్రభుత్వ భూములను పరిశీలించారు. సర్వేనెంబర్ 151లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంత హిందూ స్మశాన వాటికకు కేటా యించేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో, గ్రామసర్వేయర్, గ్రామ సర్పంచ్ సూర్యనారాయణ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు ఎంపీపీ భూమి పూజ



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని బి కొట్టాల గ్రామంలో ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ పల్లెపండుగల కింద మంజూరైన సిసి రోడ్లకు గురువారం భూమి పూజ చేశారు. ఎంపీపీ స్వగ్రామమైన బి కొట్టాల లోనే మొదట ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో గ్రామస్తులు హాజరై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులపట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కృత జ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కృషికి ప్రయ త్నిస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇల్లులేని పేదలకు ఎన్టీఆర్ గృహకల్ప కింద మంజూరుకు అర్హులైన వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రాజా, రాము, వెంగముని, నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

## తెదేపా మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



ప్రజాభూమి,రాప్తాడు :

నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా రాప్తాడు మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళికి మండల తెదేపా నాయకులు శుక్రవారం పుష్ప గుచ్ఛాలతో శు భాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీని వాసులు, పంపు ఇంద్రసేకర్ ,గంగలకుంట రమణ, పామెల్ల కొండప్ప, కనగానపల్లె ఎంపీటీసీ భాస్కర్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన




ప్రజాభూమి, రాప్తాడు :

మండల పరిధిలోని ఎస్వీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సిఐ శ్రీహర్ష ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు . ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యా యుల కు మంచి పేరు తీసుకురావాలని చెడు వ్యసనాలకు బానిస కాకుండా మత్తు బారిన పడకుం డా విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కళాశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకుంటున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఆయన సూచిం చారు అదేవిధంగా ర్యాగింగ్ కు పాల్పడకుండా తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష పూరిత రాజకీయాలు మానుకోవాలి

### -అక్రమ దాడులపై పవన్ కళ్యాణ్, బాలకృష్ణ జోక్యం చేసుకోవాలి
### -అధికారం శాశ్వతం కాదు
### -శ్రీ సత్య సాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కక్షపూరిత రాజకీయాలు కొనసాగుతున్నాయని శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. ఇలాంటి విధానాలకు కూటమి ప్రభుత్వం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల చిలమత్తూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రంగారెడ్డి పై దాడి కేసులో స్థానిక సబ్ జైలులో ఉన్న వైకాపా నాయకులను ఉషశ్రీ చరణ్ తో పాటు నియోజకవర్గ వైకాపా నేత వేణు రెడ్డి తదితరులు గురువారం పరామర్శించారు. నాయకులకు సబ్ జైలులో పరామర్శించి ధైర్యం చెప్పిన అనంతరం ఉషశ్రీ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారందరినీ ఉద్దేశపూర్వకంగా కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలులో పెడుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు మీ సంగతి చూస్తామంటూ హెచ్చరించిన టిడిపి వర్గీయులు అదే తరహాలో ఈ పన్నాగం పన్ని వైకాపా నాయకులపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసు బనాయించారని పేర్కొన్నారు. ఇటీవల రొద్దం కూడా వైకాపా సామాజిక మాధ్యమ కార్యకర్త ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్న ఉద్దేశంతో అక్రమ కేసు బనాయించి జైలు పాలు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో అక్రమ కేసులు బనాయించి వైకాపా సానుభూతిపరులను జైలు పాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు బీసీ, ఎస్సీ,ఎస్టీ , మైనార్టీలకు అన్ని విధాలా అండగా నిలిచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సమంజసం కాదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జోక్యం చేసుకొని కూటమి నాయకులు అక్రమ దాడులు చేయకుండా జోక్యం చేసుకొని కూటమి నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేయాలన్నారు. అన్యాయాలు, అక్రమాలు జరుగుతుంటే వైకాపా శ్రేణులు ప్రశ్నిస్తేనే ఉంటూ ప్రజల పక్షాన నిలబడతారని ఉషశ్రీ తెలిపారు. అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని, అక్రమ అరెస్టులను ప్రభుత్వం నివారించకపోతే ప్రజల మద్దతుతో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని, ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ శివ, వైకాపా శ్రీ సత్యసాయి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్, నాయకులు రాము, ధనుంజయ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# సచివాలయ ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

### -క్యాలెండర్ ఆవిష్కరణలో మున్సిపల్ ప్రతిపక్ష నేత రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురంటౌన్

సచివాలయ ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కౌన్సిల్ ప్రతిపక్ష నేత డీఈ రమేష్ కుమార్ సచివాలయ ఉద్యోగులకు సూచించారు. గురువారం వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్ లను రమేష్ కుమార్ తన నివాసంలో ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగుల పై ఉందన్నారు. గతం కన్న ఇప్పుడు రెట్టింపు ఉత్సహంతో పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు శివరాజ్, శేషు, రఘు నందన్, రమేష్, ఉపేంద్ర, షబ్బీర్, ఉమాపతి పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మాజీ మంత్రి, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హిందూపురం డెలిగేట్ మున్సిపల్ చైర్మెన్ బలరామిరెడ్డి కలిశారు. గురువారం తిరుపతిలో బలరామిరెడ్డి తో గురువారం తిరుపతిలో రామచంద్రారెడ్డి తో పాటు రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టత, కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారం, తాజా రాజకీయ పరిస్థితులు తదితర అంశాలపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో చర్చించినట్లు సమాచారం.

## దేశవ్యాప్త సమ్మెకు యుటియుసి సంపూర్ణ మద్దతు: రాష్ట్ర కార్యదర్శి ఏ. శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు యూటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సంబంధిత సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెకు తమ సంస్థ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉద్యోగ కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రస్తుతం కార్మికులు ఒక్కరోజు సమ్మె మాత్రమే చేశారని, కేంద్ర ప్రభుత్వం సంస్కరణలకు బ్రేకులు వేయకపోతే నిరవధిక నిరంతర సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం జరిగిన సమ్మెలో రాష్ట్రాల వారీగా చూసినట్లయితే కేరళలో సీ జ్ వర్కర్లు 24 వేల మంది 90 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ పదివేల మంది, తమిళనాడులో జనరేషన్ స్టేషన్ లో 8400 మంది ఉద్యోగులు, హర్యానాలో 3500 ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ లో 500 మంది ఉద్యోగులు, అస్సాంలో 350 మంది, తెలంగాణలో 31 జిల్లాల్లో నాలుగు వేల మంది సభ్యులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ సమ్మెకు భవిష్యత్తులో జరిగే నిరంతర సమ్మెకు యూటీయూసీ తమ సంపూర్ణ మద్దతును విద్యుత్ ఉద్యోగులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.సుబ్బరాయుడు, రాష్ట్ర నాయకులు వెంకటేశులు, తిమ్మక్క, కళ్యాణ్, చిన్న అయ్యన్న, నరేంద్ర, గోపి, హరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భూమి 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రజా భూమి బ్యూరో, అనంతపురం

ప్రజాభూమి 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గృహం నందు ఆవిష్కరించడం జరిగింది. ప్రజా భూమి తెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని, యాజమాన్యంకు సిబ్బందికి సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆంగ్ల నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి రాయలసీమ ఎడిటర్ కె పురుషోత్తం కుమార్, అనంతపురం బ్యూరో రాజా హెూన్నూర్, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి, కృష్ణారెడ్డి, బంధుకు రాజా, లవ్ కుమార్, సోమశేఖర్, హరి, పాల్గొన్నారు

## పాఠశాల కమిటీ చైర్మన్ లకు శిక్షణ.



ప్రజాభూమి ,లేపాక్షి:

మండల కేంద్రమైన లేపాక్షి లోని ఎమ్మార్సీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన పాఠశాల కమిటీ చైర్మన్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ, పాఠశాల కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి తగిన కృషి చేయాలి అన్నారు. బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు తల్లిదండ్రులతో చర్చించి ఆపేందుకు కృషి చేయాలన్నారు. ఎస్ఎంసి శిక్షణా పరిశీలకులు మాస్టర్ ట్రైనర్ బాబాద్దీన్ ఖాన్ మాట్లాడుతూ, పాఠశాల కమిటీ చైర్మన్ పదవి బాధ్యతతో కలిగి ఉండాలన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన వాటిని తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత కూడా చైర్మన్ పై ఉందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కూడా కమిటీపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుళ్లాయప్ప, ఆర్పీలు సురేష్ బాబు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ లతోపాటు ఎస్ఎంసి చైర్మన్లు సంబంధిత హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh and Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677